ప్రజాశక్తి
శుక్రవారం 11 ఏప్రిల్ 2025
8 పేజీలు




ఎన్‌టిఆర్



కృష్ణా

రాజధాని పునర్నిర్మాణ పనులకు త్వరలో శ్రీకారం

- శంకుస్థాపన చేయనున్న ప్రధాని
- తాజాగా కేంద్రం రూ.4,285 కోట్లు విడుదల
- అమరావతి - హైదరాబాద్ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేకు డిపిఆర్ సిద్ధం చేయాలని ఆదేశం
- కొత్త రైల్వే లైనుకు రెండు నెలల్లో టెండర్లు ఖరారు



ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

రాజధాని అమరావతి నిర్మాణ పనులు క్రమంగా వేగం పుంజుకుంటున్నాయి. తాజాగా హైదరాబాద్ నుంచి అమరావతికి గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేకు డిపిఆర్ సిద్ధం చేయాలని కేంద్ర ఉపరితల రవాణా శాఖ అధికారులను ఆదేశించింది. ఈ నేపథ్యంలో టెండర్లను ఖరారు చేసి ఈనెలాఖరులోగా పనులు ప్రారంభించేందుకు సిఆర్‌డిఎ అధికారులు కసరత్తు చేస్తున్నారు. రాజధాని పునర్నిర్మాణ పనులకు ఈనెల 23 లేదా 24 తేదీల్లో ప్రధాని మోడీ శంకుస్థాపన చేస్తారని అధికార వర్గాలు చెబుతున్నాయి. మొదటగా అమరావతి రాజధాని నిర్మాణ పనులకు ప్రధాని మోడీ 2015 అక్టోబరు 22న శంకుస్థాపన చేశారు. దాదాపు నాలుగేళ్లపాటు వివిధ దశల్లో నిర్మాణాలు జరిగాయి. 2019 మేలో వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత దాదాపు ఐదేళ్లపాటు నిర్మాణాలు నిలిచిపోయాయి. 2024లో తిరిగి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అమరావతి పనులను పున:ప్రారంభించారు. తాజాగా అమరావతికి కేంద్ర ప్రభుత్వం రూ.4,285 కోట్లు విడుదల చేసింది. రాజధాని నిర్మాణ పనులకు ప్రపంచ బ్యాంకు ఎడిబి నుంచి 25 శాతం నిధులు కేటాయించారు. కేంద్రం వాటా రూ.750 కోట్లతో కలిపి మొత్తం రూ.4,285 విడుదల చేయడంతో పనులు ప్రారంభించేందుకు అధికారులు కసరత్తు ముమ్మరం చేశారు. అమరావతిలో పనులు ప్రారంభమవుతున్నందున 25 శాతం నిధులు అడ్వాన్స్‌గా ఇవ్వాలని కేంద్రాన్ని కోరినట్లు సిఆర్‌డిఎ అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే కేంద్రం నిధులు విడుదల చేసిందని అధికార వర్గాలు తెలిపాయి. సిఎం చంద్రబాబు రాజధాని నిర్మాణ పనులపై ప్రతి 15 రోజులకు ఒకసారి సిఆర్‌డిఎ అథారిటీ సమావేశం నిర్వహించి పురోగతిని సమీక్షిస్తున్నారు. నాలుగు రోజుల క్రితం సిఆర్‌డిఎ 46వ అథారిటీ సమావేశం ఉండవల్లిలో జరిగింది. రాజధానికి అవసరమైన మిగిలిన నిధులను వివిధ రూపాల్లో సమీకరించేందుకు సిఆర్‌డిఎ కమిషనర్‌కు అనుమతిస్తూ అథారిటీ నిర్ణయం తీసుకుంది. పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేసేలా, మిగిలిన అవసరమైన నిధులను వివిధ ఫైనాన్సియల్ ఇనిస్టిట్యూషన్ల నుంచి సమీకరించేందుకు కూడా కమిషనర్‌కు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. అసెంబ్లీ, హైకోర్టు భవనాల టెండర్లకు ఆమోదం తెలిపిన అథారిటీ.ఎల్ వన్‌గా నిలిచిన సంస్థలకు లెటర్ ఆఫ్ అగ్రిమెంట్ పత్రాలు ఇచ్చేందుకు ఆమోదముద్ర వేశారు. అసెంబ్లీ నూతన భవనాలకు బేస్‌మెంట్ నుంచి మూడు అంతస్తుల భవనం, 11.22 లక్షల చదరపు అడుగులు, ఎత్తు 250 మీటర్లతో అసెంబ్లీ నిర్మాణానికి టెండర్లు ఖారారు చేశారు. అలాగే హైకోర్టును బేస్‌మెంట్‌తోపాటు ఏడంతస్తుల్లో నిర్మించనున్నారు. మొత్తం 20.32 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో, 55 మీటర్ల ఎత్తు నిర్మించే నిమిత్తం టెండర్లు ఖరారు చేసేందుకు సిఆర్‌డిఎకు అనుమతి ఇచ్చారు. వీటితోపాటు రైతులకు రిటర్నబుల్ ప్లాట్లు త్వరగా ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఇందుకోసం (మిగతా 2లో)

మహిళా వ్యాపారవేత్తలకు సహకారం

- రాష్ట్ర జౌళి చేనేత కమిషనర్ రేఖా రాణి
- కోవె ఎపి నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మహిళా వ్యాపారవేత్తల అభివద్ధికి ప్రభుత్వ సహకారం ఉంటుందని రాష్ట్ర జౌళి, చేనేత శాఖ కమిషనర్ రేఖా రాణి చెప్పారు. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్స్ (సిఒడబ్ల్యుఇ - కోవె) ఇండియా... ఆంధ్రప్రదేశ్ ఛాప్టర్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం గురువారం ఘనంగా జరిగింది. విజయవాడ మినర్వా గ్రాండ్‌లో జరిగిన ఈ కార్యక్రమాన్ని కోవె జాతీయ కార్యదర్శి అపర్ణ, జాతీయ సహాయ కార్యదర్శి రాధికా ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో రేఖా రాణి ముఖ్య అతిథిగా మాట్లాడుతూ మహిళా చేనేత కార్మికుల ఆరోగ్య పరీక్షలకు హెల్త్ కార్డులు వంటి సదుపాయాలను కల్పించాలని సూచించారు. చేనేత, టైలర్ల వద్ద మిగిలిన క్లాత్ ముక్కలను ఉపయోగించి సంచుల తయారీ దిశగా ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం దీనికి సంబంధించిన వస్తు సామాగ్రి, యంత్రాల కొనుగోలుకు రాయితీ అందచేస్తుందని తెలిపారు. చేనేత క్లస్టర్ల స్థాపనకు సహకరిస్తామని తెలిపారు. 'చేనేత రథం' ఉపాది హామీ పథకం ద్వారా నేరుగా నేతన్నల నుండి ఉత్పత్తులను వాహనాల్లో తీసుకెళ్లి నగర వీధుల్లో, అపార్టుమెంట్ల వద్ద విక్రయించే కార్యక్రమం చేపట్టామన్నారు. అనంతరం ఏపీ కోవె చాప్టర్ నూతన అధ్యక్షురాలుగా యార్లగడ్డ గీతా శ్రీకాంత్, కార్యదర్సులుగా విజయలక్ష్మి, జయలక్ష్మి , కోశాధికారిగా యాళ్ల పద్మలత ప్రమాణ స్వీకారం చేశారు. ఎగ్జిక్యూటివ్ కమిటీగా శోభారాణి , స్వాతి చంద్ర, కొడాలి కవిత, శ్రావణి జెట్టి, లక్ష్మి సుజన, అడ్వైసరి కమిటీగా మోహిని దేవి, మాలతి , రాజమణి, శ్రీదేవి భాద్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా ఎంఎస్‌ఎంఇ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.సుదర్శన్ బాబు, నాబార్డ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ మురారి మోహన్ బెహరా, ఎపి ఛాంబర్ ప్రెసిడెంట్ పోట్లూరి భాస్కరరావు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న రాష్ట్ర జౌళి, చేనేత శాఖ కమిషనర్ రేఖా రాణి

స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధనలో భాగస్వాములుకండి

అధికారులకు జిల్లా ప్రత్యేకాధికారి జయలక్ష్మి పిలుపు

ప్రజాశక్తి - విజయవాడ : పేదరిక నిర్మూలన కార్యక్రమాల అమల్లో అధికారులదే కీలక పాత్రని ఎన్‌టిఆర్ జిల్లా ప్రత్యేక అధికారిణి జి.జయలక్ష్మి అన్నారు. స్వర్ణాంధ్ర-2047 ప్రణాళిక, అమలుపై విజన్ డాక్యుమెంటులోని 10 మార్గదర్శక సూత్రాలపై గురువారం జిల్లా, మండల స్థాయి అధికారులతో పాటు ఎంపీడీవోలు, తహసీల్దార్లు, పంచాయతీరాజ్ ఎగ్జిక్యుటివ్ ఆఫీసర్లు, డీఎల్‌పీవోలు, వార్డు సచివాలయ అధికారులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన ప్రత్యేక కార్యశాలకు జిల్లా ప్రత్యేక అధికారిణి జి.జయలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానికంగా అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుని ప్రణాళికాబద్ధంగా అభివద్ధిలో భాగస్వామ్యులు కావాలన్నారు. కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ ఆర్థిక గణాంకాల ప్రకారం ఎన్‌టిఆర్ జిల్లా రాష్ట్రంలోనే సర్వీసు రంగంలో రెండో స్థానం, పారిశ్రామిక వద్ధిలో 5వ స్థానం, వ్యవసాయ రంగంలో 23వ స్థానంలో ఉందన్నారు. స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ 2047 లక్ష్యాలను చేరుకునే విధంగా పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ విశ్రాంత అడిషనల్ డైరెక్టర్ జనరల్ మహమ్మద్ తక్వీయుద్ధీన్, ఆర్థికవేత్త, ప్రొఫెసర్ ఎం.ప్రసాద్‌రావు అవగాహన కల్పించారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా ప్రత్యేకాధికారి జయలక్ష్మి

జర్మనీలో నర్సింగ్ ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి - విజయవాడ : ఆంధ్రప్రదేశ్ నైపున్యాభివద్ధి సంస్థ (ఎస్ఇడిఎపి), డిఆర్‌డిఎ సంయుక్త ఆధ్వర్యంలో దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన (డిడియు జికెవై) పథకం కింద జర్మనీలో నర్సింగ్ ఉద్యోగాలకు అర్హులైన వారినుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నాని ఉమ్మడి కష్ణాజిల్లా డిఆర్‌డిఎ ఎస్ఇడిఎపి పథకం సందాలకులు హరిహర నాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. బిఎస్‌సి, ఎంఎస్‌సి నర్సింగ్ అర్హత కలిగి ఉండి 20 నుంచి 35 ఏళ్లలోపు వయస్సు ఉన్న వారు అర్హులని తెలిపారు. సాధారణ ఆస్పత్రుల్లో అనుభవం కలిగి, జర్మనీ భాష నేర్చుకోవాడనికి ఆసక్తి ఉన్నవారు అర్హులని తెలిపారు. ఉచిత భోజన వసతి కల్పించి ఉచితంగా జర్మనీ భాషపై శిక్షణ ఇస్తామని తెలిపారు. ఎంపికైన వారికి విమాన ఛార్జీలు ఉచితమని, జీతం నెలకు రూ.2.4 లక్షల నుండి రూ.3.10 లక్షల వరకు ఉంటుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ ద్వారా ఉద్యోగ అవకాశాలను కల్పిస్తామని తెలిపారు. విజయవాడ భవానీపురం స్కిల్ కళాశాలలో ఈనెల 14 నుండి తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు. పూర్తివివరాలకు 99630 74879, 94927 19843, 72888 73337 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

కొండపల్లి బొమ్మ ఖ్యాతికి ఎక్స్‌పీరియన్స్ సెంటర్

కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : దేశ, విదేశాల్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కొండపల్లి బొమ్మల ఔన్నత్యాన్ని నేటి తరానికి చాటిచెప్పేలా ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను అభివద్ధి చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. కలెక్టర్ లక్ష్మీశ గురువారం వివిధ శాఖల అధికారులతో కలిసి ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లిలో పర్యటించారు. హస్తకళాకారుల సొసైటీ భవనాన్ని పరిశీలించి, చేపట్టాల్సిన పనులపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాను పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రత్యేకంగా ప్యాకేజీలకు రూపకల్పన చేసినట్లు తెలిపారు. దీనిలో భాగంగా శతాబ్దాల చారిత్రక వారసత్వానికి సజీవ సాక్ష్యంగా ఉన్న కొండపల్లి బొమ్మ విశిష్టతను పర్యాటకులకు చాటిచెప్పేలా ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను అభివద్ధి చేస్తామని చెప్పారు. కలెక్టర్ వెంట విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, జిల్లా పర్యాటక అధికారి శిల్ప, కొండపల్లి మునిసిపల్ కమిషనర్ రమ్య కీర్తన తదితరులు ఉన్నారు.



కొండపల్లిలోని హస్తకళాకారుల సొసైటీ భవనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

అంబేద్కర్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

ఇండియన్ అంబేద్కర్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ తారకప్రసాద్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అంబేద్కర్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఇండియన్ అంబేద్కర్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఉప్పులేటి తారకప్రసాద్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం అంబేద్కర్ జయంతిని అధికారికంగా నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసిందని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా అంబేద్కర్ జయంతిని అధికారికంగా అన్నిచోట్ల నిర్వహించేలా ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. ఎన్‌టిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రతి అంబేద్కర్ జయంతి రోజున ఎస్‌సిలకు ప్రత్యేక సంక్షేమ పథకాలను ప్రకటించేవారని గుర్తుచేశారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఏర్పాటు చేశారని తెలిపారు. ఎస్‌సిల రిజర్వేషన్‌ను 14 శాతం నుంచి 15 శాతం పెంచారని తెలిపారు. వివిధ రంగాలలో నైపుణ్యం కలిగిన వారికి దళిత రత్న అవార్డు ఇచ్చేవారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రతియేటా అంబేద్కర్ జయంతి రోజున రాష్ట్ర స్థాయి అవార్డును ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. ఎస్‌సిల రిజర్వేషన్‌ను 18 శాతానికి పెంచాలని, దళిత మహిళలపై దాడులను అరికట్టాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులకు ఉపకార వేతనాలను పెంచాలని, స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేసి సివిల్స్, గ్రూప్-1 పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇవ్వాలని కోరారు. అంబేద్కర్ స్మృతి వనం వద్ద కన్వెన్షన్ సెంటర్‌ను త్వరగా పూర్తి చేయాలని డాక్టర్ తారకప్రసాద్ విజ్ఞప్తి చేశారు. అంబేద్కర్ జయంతి వేడుకల నిర్వహణకు వివిధ సంఘాల నాయకులతో రాష్ట్ర స్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు.

50 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి - విజయవాడ



రేషన్ బియ్యం పక్కదారి పట్టిస్తున్న నరేంద్రుడుని విజిలెన్స్ పోలీసులు పట్టుకున్నారు. విజయవాడ ఘంటసాల సంగీత కళాశాల సమీపంలో సుమారు 50 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని కొరియర్ వాహనంలో తరలిస్తుండగా, విజిలెన్స్ సిఐ ఉమర్ పట్టుకున్నారు.



నూతన కార్యవర్గం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్యాక్డ్ ఎల్‌పిజి ట్రాన్స్‌పోర్టర్స్ అసోసియేషన్ పేరుతో నూతనంగా సంఘాన్ని ఏర్పాటు చేసినట్లు అధ్యక్షులు సూరపనేని సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడలో జరిగిన సమావేశంలో అసోసియేషన్ చైర్మన్‌గా జివిఎస్ శర్మ, కార్యదర్శిగా ఆర్.శివకుమార్, కోశాధికారిగా సిహెచ్.రామకష్ణలను ఎన్నుకున్నట్లు తెలిపారు. పలువురు సభ్యులతో కమిటీ నియమించారు.

పోటీ పరీక్షలకు పుస్తకాల బహూకరణ

ప్రజాశక్తి - విజయవాడ

గవర్నర్‌పేటలోని ఠాగూర్ స్మారక గ్రంథాలయానికి సాయి సేవా సమితి సభ్యులు గూడూరు నారాయణ రావు, మహాలక్ష్మి దంపతులు పోటీ పరీక్షల పుస్తకాలను బహూకరించారు. తమ పెళ్లి రోజు సందర్భంగా విద్యార్థులకు రూ.3 వేల విలువ చేసే డిఎస్‌సి, రీజనింగ్, అర్థమెటిక్, ఇంగ్లీష్, జనరల్ స్టడీస్ తదితర పుస్తకాలను గ్రంథాలయనికి బహుకరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి కె.రమాదేవి, కె.నాగరాజు, సేవా సమితి సభ్యులు నాదెండ్ల ఉమాదేవి పాల్గొన్నారు.



గ్యాస్ ధర పెంపుపై పలు సంఘాల నిరసన



సింగ్‌నగర్‌లో...

ప్రజాశక్తి - విజయవాడ, వన్‌టౌన్ : పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ గురువారం విజయవాడలో పలుచోట్ల ధర్నాలు నిర్వహించారు. వివిధ సంఘాల ఆధ్వర్యాన జరిగిన ఈ ధర్నాల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ మహిళ సమాఖ్య (ఎన్‌ఎఫ్‌ఐడబ్ల్యు) ఆధ్వర్యాన అజిత్‌సింగ్‌నగర్‌లో నిరసన తెలిపారు. పైపుల్ రోడ్ సెంటర్లో కట్టెల పొయ్యిపై ఆహారం వండుకొని వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య విజయవాడ నగర అధ్యక్ష కార్యదర్శులు ఓర్సు భారతి, పంచదార్ల దుర్గంబ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజలపై భారాలు మోపుతోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శివర్గ సభ్యులు కెవి.భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు. ప్రగతిశీల మహిళా సంఘం (పిఒడబ్ల్యు) ఆధ్వర్యాన ధర్నా చౌక్‌లో ధర్నా నిర్వహించారు. ఈకార్యక్రమంలో పిఒడబ్ల్యు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆర్.గంగాభవాని మాట్లాడుతూ సంక్షేమ పథకాలను అమలు చేసే వైపుగా దష్టి పెట్టకుండా కేవలం బ్రాందీ షాపుల వాటాలు పంచుకోవడంపైనే దష్టి పెట్టారన్నారు. పిఒడబ్ల్యు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు పి.పద్మ మాట్లాడుతూ మహిళలపై చేయి వేయాలంటే భయపడే విధంగా చర్యలు తీసుకుంటామని ఎన్నికలకు ముందు ప్రగల్భాలు పలికిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఏమైపోయారో అర్థం కావడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో పిఒడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.దుర్గ పాల్గొన్నారు. ఎంసిపిఐ యు ఆధ్వర్యాన వన్‌టౌన్లో ధర్నా నిర్వహించారు. గ్యాస్ బండలు ఎత్తుకొని అర్ధనగ్న ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు ఎస్ కె.ఖాదర్ బాషా మాట్లాడుతూ 32 కోట్ల మంది వినియోగదారులపై రూ.9100 కోట్ల భారాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మోపిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం అనేక సార్లు గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచుతూ ప్రజలపై వేల కోట్ల భారం మోపుతున్నా రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం నోరు మెదపడంలేదన్నారు. గత ఎన్నికల సమయంలో బాదుడే బాదుడు అన్న టిడిపి నేతల జాడ కనిపించడంలేదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రాచపూడి బాబురావు, ఎస్‌కె ఏజాజ్, ఎస్‌డి. వాహెద్ పాల్గొన్నారు.



ధర్నా చౌక్‌లో....



వన్‌టౌన్‌లో...

సర్టిఫికెట్లు పోయినవి

ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం వెల్వడం గ్రామ కాపురస్థురాలు అయిన తమ్మినేని లావణ్య S/o శ్రీనివాసరావు. నాకు సంబంధించిన పదవ తరగతి (S.S.C) ఒరిజినల్ మార్క్స్ మెమో, ఇంటర్మీడియట్ ఒరిజినల్ మార్క్స్ మెమో, బీటెక్ ఒరిజినల్ మార్క్స్ మెమో, ప్రొవిజినల్ సర్టిఫికెట్లు బ్యాగ్ లో పెట్టుకుని జిరాక్స్ తీయించుకునేందుకు ఈనెల ఐదవ తేదీన వెల్వడం నుంచి బైక్ పై మైలవరం వస్తుండగా బ్యాగ్ ఎక్కడో జారి పోయింది. ఎంత వెతికినా దొరకలేదు. ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది ఫోన్ నంబర్ కు తెలియజేయగలరు.

ఫోన్ నెం. 9966683644.

ANDHRA PRADESH INDUSTRIAL INFRASTRUCTURE CORPORATION LIMITED
(An undertaking of the Govt. of Andhra Pradesh)
Zonal Office: Industrial Park : VIJAYAWADA - 520 007.

e-Procurement Notice

TENDER NOTICE No.01/ZM-VJA/APIIC/2025-26 Dt:10-04-2025

Name of the work: Providing Thermoplastic paint (Road marking), Jungle clearance, and installation of a name boards at the entrance of Green Field Road for the grand entrance to MIP Mallavalli, Krishna District. **ECV:Rs.22,36,249.00**

Bid download starts from **10.04.2025 at 8.00 PM** and last date for submission of bid is on **17.04.2025 at 3.00PM.** The details of Tender Notice and bid document can be downloaded from website **www.apeprocurement.gov.in.**

ZONAL MANAGER
APIIC : VIJAYAWADA

రోడ్లపై పశువులను వదిలితే జరిమాన : విఎంసి

ప్రజాశక్తి - విజయవాడ : రోడ్లపై పశువులను వదిలిన యజమానులకు రూ.10 వేల వరకు జరిమానా విధించనున్నట్లు నగరపాలక సంస్థ ఇన్చార్జి కమిషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు అసౌకర్యం కలిగించే అంశాలను దష్టిలో ఉంచుకొని ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పశువుల నియంత్రణను వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి.ఎస్.ఎస్. రెడ్డి పర్యవేక్షిస్తారని తెలిపారు.

సైన్స్ విహారయాత్రను జెండా ఊపి ప్రారంభిస్తున్న డిఇఒ యు.వి.సుబ్బారావు



సైన్స్ విహార యాత్ర ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల హైదరాబాద్ సైన్స్ విహారయాత్ర గురువారం ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, సమగ్రశిక్ష ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో వివిధ వైజ్ఞానిక ప్రదర్శనల్లో ప్రతిభ చూపిన 101 మంది విద్యార్థులు, 20 మంది గైడ్ టీచర్లతో కలిసి విజయవాడలోని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం నుండి విహార యాత్రకు బయలుదేరారు. జిల్లా విద్యాశాఖాధికారి యు.వి.సుబ్బారావు సైన్స్ విహారయాత్రను ప్రారంభించారు. ముందుగా భవానీపురంలోని రీజనల్ సైన్స్ సెంటర్ (అప్ కాస్ట్)ను సందర్శించారు. అనంతరం గరికపాడులోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా క్షేత్రాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ మైనం హుస్సేన్, ఎపి ఫిజికల్ సైన్స్ ఫోరం కార్యదర్శి పి.నాగేశ్వరరావు, బయాలజీ ఫోరం కార్యదర్శి డాక్టర్ ఎమ్. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రాజధాని పునర్నిర్మాణ పనులకు త్వరలో శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)

రూ.15 వేల కోట్లతో పనులు చేపట్టనున్నారు. రాజధాని నిర్మాణంలో రైతులకు రిటర్నబుల్ ప్లాట్లు కేటాయింపు కీలక ఘట్టంగా చెబుతున్నారు. ఈదిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రాయపూడిలో సిఆర్‌డిఎ కార్యాలయ నిర్మాణం వేగంగా జరుగుతోంది. రూ.69 కోట్లతో 3.62 ఎకరాల్లో దీని నిర్మాణం చేపట్టారు.

పట్టాలపైకి అమరావతి రైల్వే లైన్ ప్రాజెక్టు

అమరావతి రైల్వే లైనుకు కేంద్రం పచ్చజెండా ఊపింది. రెండు నెలల్లో ఈపిసి విధానంలో టెండర్లు ఖరారు చేయనున్నారు. మొదటి దశలో ఎర్రుపాలెం నుంచి నంబూరుకు వయా వడ్లమాను మీదుగా రైల్వేలైను నిర్మించనున్నారు. దీనిలో భాగంగా రాజధాని గ్రామాలకు అనుసంధానం చేస్తూ కృష్ణానదిపై వంతెన నిర్మాణం చేపట్టనున్నారు. అలాగే అమరావతి రాజధానిలోని వెలగపూడిలో సిఎం చంద్రబాబు శాశ్వత నివాసానికి బుధవారం శంకుస్థాపన జరిగడం కొసమెరుపు.

నోటీసు
మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఈ.పి. నెం.101/2024 ఇన్ ఓ.యస్.నెం.169/1985

బిట్వీన్ :
Allam Govindu @ Govinda Rajulu (died) and others ..... డిహెచ్ఆర్స్
ఎదిరి
Allam Venkata Subbamma (died) and others .... జెడిఆర్స్

To,
JDR7 : Pilli Rajeswari, W/o Eswara Rao, Annepuram Village, Gannavaram Mandal, Krishna District.

పై నెంబరు డిక్రీ అమలు పిటీషన్‌లో మీకు శ్రీ కోర్టు మరియు పోస్టు ద్వారాను నోటీసులు చేయించినను మీరు తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా నోటీసు నిమిత్తం శ్రీ కోర్టువారు ఆర్డరు వేస్తూ మీ హాజరు కొరకు ది. 28-4-2025 తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల సదరు ఈ.పి. మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదాతేది : 28-4-2025

టి.ప్రభాకరరావు,
డిహెచ్ఆర్స్ తరపు అడ్వకేట్,
తెనాలి. సెల్ : 73969 61972

IN THE COURT OF THE HON'BLE XXI JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT :: HYDERABAD
O.S.NO. 3774 OF 2023

Between:
Union Bank of India, (erstwhile Andhra Bank merged in UBI) Credit Card Division, Koti, Hyderabad, represented by the Manager ...Plaintiff

And

Sri Naga Malleswara Rao Kallepalli,, S/o. Sri Pothuraju, aged about 43 years, Occ: Manufacturing, R/o.H.No.74-6/7-3/4, Nethaji Road, Ayyapa nagar, Patamata, Vijayawada, Krishna, Andhra Pradesh-520011 ...Defendant

The plaintiff filed the above numbered suit against you, for recovery of Rs.2,05,943.77Ps. (Rupees Two Lakh Five Thousand Nine Hundred Forty Three and Seventy Seven Paise only) with subsequent interest @ 2.95% per month compounded monthly and service charges from date of suit till realisation and costs and the same stands posted to **25 -04-2025** for your appearance in person or through duly appointed Advocate at 10-30A.M and if you fail to so appear, the matter will be decided on merits, in your absence.

(BY ORDER OF THE COURT)

Sd/- (S.VIKRAMADITYA BABU)
Counsel for the Plaintiff
H.No.16-11-16/T/5,
West Prasanthnagar Colony,
Moosarambagh,
Hyderabad-500 036

గ్రామపంచాయతీ కార్యాలయం, తొర్రగుడిపాడు

నందిగామ మండలం, కృష్ణాజిల్లా

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. **తేది : 8-04-2025**

ఎన్టీఆర్ జిల్లా, నందిగామ మండలం తొర్రగుడిపాడు గ్రామ పంచాయతీ కార్యాలయం నందు 2025-26 సం. నకు కాంట్రాక్టు లేబర్ పద్ధతి పై ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు గాను ది. 12.4.2025 వ తేదీన ఉదయం 12.00 గం. లకు సీల్డు టెండర్లు స్వీకరించ బడును. అదే రోజు మధ్యాహ్నం గం. 2.00.ని.లకు టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరవబడును. పూర్తి వివరాలు ఆఫీసు పని వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

కాలపరిమితి... 01-4-2025 నుండి 31.3.2026 వరకు

వ.నెం.	పని వివరములు	ధరావత్తు రూ.
1.	పారిశుధ్య పనులు నిర్వహణ కు 01	రూ. 1000/-
2.	వీధి విద్యుత్ దీపాలు నిర్వహణ 01	రూ. 1000/-

గమనిక : 1. గతంలో గ్రామ పంచాయతీ లో పని చేసిన వారికి ప్రాధాన్యత.
2.గ్రామ పంచాయతీ నిధులు నిల్వ బట్టి వేతనాలు చెల్లింపులు చేయబడును
3.టెండర్లు నిర్వహణ లేదా రద్దు చేయుటకు గ్రామ పంచాయతీ కి పూర్తి అధికారం కలదు.
4.పైన తెలిపిన పనులే కాకుండా పంచాయతీ కి సంబంధించిన ఇతర పనులు చేయుటకు అంగీకారం తెలుపవలెను.

సం/- చెరుకూరి హైమారావు, సర్పంచ్, గ్రామపంచాయతీ, తొర్రగుడిపాడు

సం/- మహమ్మద్ ఖాసిం, పంచాయతీ కార్యదర్శి, గ్రామపంచాయతీ, తొర్రగుడిపాడు

మహిళలు, చిన్నారుల భద్రతకు చర్యలు

● కృష్ణాజిల్లా ఎస్‌పి గంగాధరరావు



మాట్లాడుతున్న ఎస్‌పి

ప్రజాశక్తి- కలక్టరేట్ (కృష్ణా) : మహిళలు, చిన్నారుల భద్రతపై ప్రత్యేక దష్టి సారించాలని జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు సూచించారు. జిల్లా పోలీస్ కార్యాలయ సమావేశ హాలులో గురువారం పోలీస్ అధికారులతో నెలవారి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ స్నేహపూర్వక పోలీసింగ్ ప్రజలకు అందిస్తూ, మహిళలు, చిన్నారుల భద్రతపై దష్టి సారించాలన్నారు. అదేవిధంగా శాంతిభద్రతల పరిరక్షణకు కషి చేయాలన్నారు. నేరం జరిగిన తర్వాత దర్యాప్తు చేసే కన్నా, నేరం జరగకుండా ఉండటానికి ముందస్తు చర్యలు చేపట్టి ప్రశాంత వాతావరణంలో ప్రజల జీవించేలా చూడాలని ఆదేశించారు. మహిళలు, పిల్లల సంబంధిత నేరాల విషయంలో పోలీసులు వెంటనే ఎఫ్ఐఆర్ రిజిస్ట్రే షన్ చేసి త్వరితగతిన విచారణ పూర్తి చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలని సూచించారు. అదేవిధంగా స్కూళ్లు, కాలేజీలో అవేర్నెస్ క్యాంపులు కండక్ట్ చేయాలని, పిల్లలకు బ్యాడ్ టచ్, గుడ్ టచ్ గురించి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. శక్తి బందాల ద్వారా ప్రతి పాఠశాల, కళాశాలలో జన సంచారం అధికంగా ఉన్న ప్రదేశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ప్రతి ఒక్కరు తమ సమస్యను గూర్చి ధైర్యంగా ఫిర్యాదు చేసేలా అవగాహన కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గంజాయి నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించిందని ఆ కార్యాచరణ ప్రకారం జిల్లాని గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి అందరూ కషి చేయాలన్నారు.ప్రస్తుతం సైబర్ క్రైమ్స్ ఎక్కువగా జరుగుతున్నందున జిల్లాలో దీని కొరకు ప్రత్యేక సైబర్ క్రైమ్ టీం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సైబర్ క్రైమ్ నివారణకు చర్యలు తీసుకోవాలని, పెండింగ్లో ఉన్న సైబర్ క్రైమ్ కేసుల విచారణను త్వరగా ముగించాలన్నారు.అలాగే ప్రతి పోలీసు అధికారి తమ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలను సందర్శించి పల్లెనిద్ర కార్యక్రమాలను చేపట్టి, అక్కడి సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకొని శాంతి భద్రతలను పరిరక్షించాలని తెలిపారు.



అవనిగడ్డలో ఫిర్యాదు చేస్తున్న వైసిపి నాయకులు

కిరణ్ పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

ప్రజాశక్తి-అవనిగడ్డ : రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్‌రెడ్డి సతీమణి వైయస్ భారతి పై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన ఐ టిడిపి కార్యకర్త చేబ్రోలు కిరణ్‌పై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని అవనిగడ్డ పోలీస్ స్టేషన్లో వైసిపి నాయకులు ఫిర్యాదు చేశారు. జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఎస్సై కె శ్రీనివాసరావును కలిసి తక్షణమే కిరణ్ పై ఎఫ్ఐఆర్ నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. పార్టీ నాయకులు నలకుర్తి పధ్వి రాజు, గరికపాటి వెంకటకష్ణారావు, మండల యూత్ కన్వీనర్ చింతలపూడి బాలు, తదితరులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి జగ్గయ్యపేట :** పట్టణ పోలీస్ స్టేషన్‌లో చేబ్రోలు కిరణ్‌పై రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్, పట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్, వైఎస్ఆర్సిపి నాయకులు వి మనోహర్ పట్టణ ఎస్సై రాజుకు ఫిర్యాదు చేశారు. చేబ్రోలు కిరణ్ అనే వ్యక్తి వెనక కుట్రకోణం దాగి ఉంటే దానిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి భవిష్యత్తులో ఏ రాజకీయ పార్టీ నాయకుడు కుటుంబంలోని ఆడవాళ్లను కూడా దూషించకుండా చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకోవాల కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు దివ్వెల రామారావు, ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు గంగోలు వినోద్ కుమార్ పాల్గొన్నారు.



డాక్టర్‌ను సత్కరిస్తున్న కిషోర్‌బాబు

డాక్టర్ సంజయ్‌కు సత్కారం

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు ప్రభుత్వాసుపత్రి సూపరిండెంట్‌గా డాక్టర్ సంజయ్ మంత్ర రెండున్నర సంవత్సరాలుగా విశిష్టమైన సేవలు అందించారని కంకిపాడు ప్రభుత్వాసుపత్రి మాజీ చైర్మన్ యలమంచిలి కిషోర్ బాబు ప్రశంసించారు. డాక్టర్ సంజయ్ మంత్ర ఉద్యోగోన్నతిపై బదిలీ కావడంతో గురువారం కంకిపాడు ప్రభుత్వాసుపత్రిలో సంజయ్ మంత్ర అందించిన సేవలను కొనియాడి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ సంజయ్ మంత్ర మున్ముందు మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, పేద ప్రజలకు మరింతగా వైద్య సేవలు అందించాలని కోరారు.

ముందు చెల్లిస్తే ఐదు శాతం రాయితీ

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని ఇంటి పన్ను, నీటి పన్ను చెల్లింపుదారులు 2025-26 ఆర్థిక సంవత్సరానికి ముందుగా చెల్లిస్తే ఐదు శాతం తగ్గింపు ఇస్తామని నగరపాలక సంస్థ రెవిన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. 2024- 25 సంవత్సరానికి గాను ఇంకా పన్ను చెల్లించని వారి దగ్గర నుంచి రెండు శాతం అపరాధ రుసుముతో పన్నులు వసూలు చేస్తామని చెప్పారు. ప్రతి సంవత్సరం వార్షిక పన్నులు 15 శాతం చొప్పున పెరుగుతాయని వివరించారు.

జీవన ప్రమాణాల మెరుగుదలకు ప్రణాళికలు : కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : పేద ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం ఆయన గుడ్లవల్లేరులోని మండల పరిషత్ అభివద్ధి అధికారి కార్యాలయంలో అధికారులతో సమావేశమై అత్యంత పేదల జాబితాను సిద్ధం చేయడంపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గుడ్లవల్లేరు మండలంలో సామాజిక ఆర్థిక జీవన స్థితిగతుల ఆధారంగా అత్యంత పేదలను గుర్తించి జాబితాను త్వరితగతిన సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పేదలను గుర్తించడంతో పాటు వారి ఉపాధికి ఏ విధమైన నైపుణ్యాలు, ఆర్థిక సాయం, మార్కెటింగ్ అవకాశాలు తదితర అంశాలను గుర్తించాలన్నారు. ఈ సమావేశంలో గుడివాడ డివిజన్ ఆర్డిఓ జి బాలసుబ్రమణ్యం, డి ఆర్ డి ఎ పి డి హరిహరనాథ్, ఎంపీడీవో టి విజయ సారధి, తాసిల్దార్ బిలోకరాజు పాల్గొన్నారు.

పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న మహిళలు

ప్రజాశక్తి-కంకిపాడు : వంట గ్యాస్ సిలిండర్ ధర 50 రూపాయలు పెంచడంపై కంకిపాడు రామాలయం సెంటర్‌లో మహిళా మండలి ఆధ్వర్యంలో నిరసనను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా మండలి నాయకురాలు కనకదుర్గ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా ప్రజలపై అధిక బారాలు మోపటానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి సామాన్య ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురి అవుతుంటే ఇప్పుడు గ్యాస్ రేట్లు పెంచి వారిపై కక్ష సాధిస్తున్నారని అన్నారు.పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు పద్మ, లక్ష్మి, అనసూర్యావతి, ఆశా, మంజు, టి,దివ్య, స్రవంతి పాల్గొన్నారు



అదనపు గదులకు శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్ఎ కృష్ణప్రసాద్

అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటుమిల్లి గ్రామంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అదనపు తరగతి గదులు నిర్మాణం, ఆధునికీకరణ పనులకు పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ శుక్రవారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అతికొద్ది రోజుల్లోనే డిగ్రీ కళాశాలకు 5 కోట్ల నిధులు ఇచ్చిందన్నారు. అదేవిధంగా పెడన నియోజకవర్గంలో 22 కోట్ల ఉపాధి హామీ నిధులతో ప్రతి గ్రామంలో సిసి రోడ్లు వేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల 27వ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ జగన్మోహన్రావు, వైస్ ప్రిన్సిపాల్ దేవ జయరాజు, మట్ట రాధాకష్ణ, డి.సీ చైర్మన్, బొర్ర కాశి పాల్గొన్నారు.

ధర్మకర్తగా పెళ్లూరి ప్రమాణస్వీకారం



ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : మోపిదేవి మండల పరిధిలోని పెదప్రోలు గ్రామంలో ఉన్న శ్రీ భూ నీలా సమేత చెన్నకేశవ స్వామి ఆలయ అనువంశిక ధర్మకర్తగా పెళ్లూరి వెంకటేశ్వరరావు గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి జిల్లా ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం చేయించారు. ముఖ్య అతిథులుగా మోపిదేవి జడ్పిటిసి సభ్యులు మల్లికార్జునరావు, ఎంపీపీ దుర్గావాణి, పంచాయితీ సర్పంచ్ పోలిమెట్ల ఏసుబాబు పాల్గొన్నారు.

కలగానే సొంతింటి నిర్మాణం

● జగనన్న కాలనీల్లో మొండిగోడలు దర్శనం ● పూర్తయిన ఇళ్లకూ బిల్లులు రాక ఇబ్బందులు



మొండిగోడలు దర్శనమిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-చల్లపల్లి : కలగానే పేదవాడి ఇంటి నిర్మాణం మిగిలిపోయింది. ఎక్కడ చూసినా అలంకారంగా మిగిలిన ఇంటి పిల్లర్లు, సగం వరకు లేచి ఆగిపోయిన ఇళ్లు, సగం వరకు లేచిన ఇళ్ల మధ్యలో పెరిగిన రెల్లు దుబ్బులు, పిచ్చి మొక్కలు పచ్చదనంతో ప్రజలకు స్వాగతం పలుకుతున్నాయి. ఇదీ చల్లపల్లిలోని జగనన్న కాలనీ పరిస్థితి. గుడిసెలు లేని గ్రామాలను తయారు చేస్తానని ప్రకటనలు గుప్పించిన గత ప్రభుత్వం పేదవాడి ఇంటి నిర్మాణానికి ఒకటిన్నర ఒకటిన్నర సెంటు నివేశ స్థలం మంజూరు చేసి వెంటనే ఇల్లు నిర్మించకపోతే రద్దు చేస్తామని అధికారులు లబ్ధిదారులు హెచ్చరించారు. లబ్ధిదారులు లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టి పునాదులు వేసి పిల్లర్లు లేపి బేస్మెంట్ వరకు మెరక వేశారు. బిల్లులు రాకపోవడంతో ఎక్కడి వేసిన గొంగళి అక్కడే అన్న చందాన తయారైనది లబ్ధిదారుల పరిస్థితి. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నా సొంత ఇల్లు ఏర్పడుతుందని ఆశతో అధిక వడ్డీలకు రుణాలు తెచ్చి కొందరు నిర్మాణాలు పూర్తి చేశారు. కాలనీలో రోడ్లు లేక, తాగునీరు అందక నానా ఇబ్బందులు పడుతున్నారు. కాలనీలో ఇళ్ల మధ్యలో పెరిగిన పిచ్చి మొక్కలు, రెల్లు దుబ్బులలో విష సర్పాలు సంచరిస్తున్నాయి. వసూలు ఇలా ఉంటే వర్షాకాలంలో ఎలా ఉంటుందో అని భయభ్రాంతులవుతున్నారు.. చిన్నపాటి వర్షానికి రహదారులలో ప్రయాణం ఎలా అనే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో ఎక్కడ చూసినా మొండి గోడలు, పైకి లేచిన పిల్లర్లు, పిచ్చి మొక్కలు దర్శనమిస్తున్నాయి. ఇది ఎలా ఉండగా సగం వరకు ఆగిపోయిన ఇళ్ల లబ్ధిదారులు రుణ బాధలు తట్టుకోలేక వలస వెళ్లే పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.జగనన్న కాలానీలో సుమారుగా 200 మంది లబ్ధిదారులు ఉండగా 70 గహాలు మాత్రమే పూర్తి అయినాయి. కాలనీలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని, రహదారుల నిర్మాణం చేయాలని, డ్రైనేజీ వ్యవస్థ నెలకొల్పాలని, కాలనీలో రోడ్ల పైన జంగల్ క్లియరెన్స్ చేయించాలని అధికారులను కాలనీవాసులు వేడుకుంటున్నారు.

గ్రంథాలయ సంఘం సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

మొట్టమొదటి గ్రంథాలయ సంఘం 110 సంవత్సరాలు క్రితం స్థాపితమై నేటికి అదే ఆశయంతో కృషి చేయటం గొప్ప విషయం అని, ఒక స్వచ్ఛంద సేవా సంస్థ శతాధిక సంవత్సరాలుగా మనుగడ సాగిస్తూ మరింతగా ఉత్సాహంగా పని చేయడం అపురూపమని ప్రభుత్వ ఆసుపత్రి రిటైర్డ్ వైద్యాధికారి, పుస్తక ప్రియులు డాక్టర్ డి.ప్రసాద్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రంధాలయ సంఘం నూట పదకొండవ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విజయవాడలోని పాతూరి నాగభూషణం గ్రంధాలయ శిక్షణాలయం ఆధ్వర్యంలో గురువారం ఉదయం సర్వోత్తమ భవనంలో సదస్సు జరిగింది ఈ సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతు సమాజంలో అందరూ విద్యా విజ్ఞానవంతులవ్వాలని తలంపుతో అయ్యంకి వెంకటరమణయ్యగారు స్థాపించిన గ్రంథాలయ సంఘం పాతూరి నాగభూషణం, రావి శారదల నేతత్వంలో మరింత ముందుకు సాగుతూ విజ్ఞానదాయక ఫలాలు అందించడం గొప్ప విషయం అన్నారు. సంఘ ప్రధాన



కార్యదర్శి డాక్టర్ రావి శారద కార్యక్రమాన్ని నిర్వహిస్తూ గ్రంథాలయ సంఘ ఆవిర్భావ విశేషాలను సాధించిన విజయాలను వివరించారు. గ్రంథాలయ శిక్షణాల విద్యార్థులు గురుమూర్తి, శ్రీరాములు, లిఖిత ఆంధ్రప్రదేశ్ గ్రంధాలయ సంఘం,గ్రంథాలయ ఉద్యమంలోని ముఖ్య ఘట్టాలను వివరించారు. అనేక మంది విద్యార్థులు స్థానిక గ్రంథాలు ఈ పాఠకులు ఇందు పాల్గొన్నారు. తొలుత సంఘస్థాపకులు వెంకటరమణయ్య గారితో పాటు గాడిచెర్ల, పాతూరి విగ్రహాలకు పూలమాల సమర్పించి ఘన నివాళులర్పించారు.

రైతుల్ని ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం : తన్నీరు



ప్రజాశక్తి-జగ్గయ్యపేట: రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు విమర్శించారు. గురువారం పట్టణంలోని స్థానిక వైసిపి కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందన్నారు. రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలని అన్నారు. ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రాల్లో అమ్మకాలు చేసుకోవడానికి రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పేరుతో రూ.20 వేలు పెట్టుబడి సహాయం అందిస్తానని చెప్పి ఇప్పుడు ప్రభుత్వం రిక్తహస్తం చూపుతోందన్నారు. కూటమి ప్రభుత్వంలో గిట్టుబాటు ధరలు లేక అప్పుల బాధతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర రూ.1730 ఇచ్చి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట అధ్యక్షులు వట్టెం మనోహర్, మున్సిపల్ వైస్ చైర్మన్ పఠాన్ హాఫిజున్నిసా ఫిరోజ్ ఖాన్, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్, ఎన్టీఆర్ జిల్లా అధికార ప్రతినిధి చింతకుంట్ల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కొలికపూడిని కలిసిన వీరారెడ్డి దంపతులు

ప్రజాశక్తి-గంపలగూడెం: తిరువూరు ఏఎంసి నూతన చైర్మన్ రేగళ్ల లక్ష్మీ అనిత దంపతులు తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావును ఎమ్మెల్యే నివాసంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. పదవి పొందిన నేపథ్యంలో మొదటిసారిగా కొలికపూడిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వీరారెడ్డి దంపతులను సత్కరించారు.

ఇసుక లారీలు స్వాధీనం

ప్రజాశక్తి-వత్సవాయి: తెలంగాణకు అక్రమ రవాణా చేస్తున్న రెండు ఇసుక లారీలను పట్టుకున్నట్లు పెనుగంచిప్రోలు ఎస్సై అర్జున్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చందర్లపాడు మండలం కసరబాద్ నుంచి తెలంగాణకు అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు సమాచారంతో రెండు టిప్పర్లను పట్టుకున్నట్లు తెలిపారు. కొనకంచి క్రాస్ రోడ్డు వద్ద స్వాధీనం చేసుకుందామని పేర్కొన్నారు. గండేపల్లికి చెందిన షేక్ షబ్బీర్ కీసరకు చెందిన అంగిరేకుల రాంబాబులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఫెన్సింగ్ క్రీడాకారిణికి అభినందన

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: అంతర్జాతీయస్థాయి ఫెన్సింగ్ క్రీడల్లో సైతం అత్యుత్తమంగా రాణించి రాష్ట్ర ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా పెంచాలని భీమవరానికి చెందిన ఫెన్సింగ్ క్రీడాకారిణి మంతెన ధతి సమీక్షను శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు సూచించారు. విజయవాడలోని శాప్ కార్యాలయంలో శాప్ చైర్మన్‌ను గురువారం ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు. ఒరిస్సా రాష్ట్రం కటక్‌లోని జేఎన్ ఇండోర్ స్టేడియంలో మార్చి 27వ తేదీ నుంచి 30వ తేదీ వరకూ జరిగిన 26వ జాతీయ సబ్ జూనియర్ ఫెన్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఫాయిల్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించినట్లు క్రీడాకారిణి వివరించారు. ఈ సందర్భంగా క్రీడాకారిణిని శాప్ చైర్మన్ అభినందిస్తూ ప్రభుత్వం పరంగా



శాప్ నుంచి పూర్తి సహాయసహకారాలు అందిస్తామని, భవిష్యత్తులో అంతర్జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని ఏపీ సత్తా చాటాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఫెన్సింగ్ కోచ్ జీఎస్‌వీ కష్ణమోహన్, భీమవరం ఫెన్సింగ్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

గ్యాస్ ధర తగ్గించాలని సిపిఎం నిరసనలు

ప్రజాశక్తి-తిరువూరు: పెంచిన గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం తిరువూరు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బోసు బొమ్మ అటో స్టాండ్ సెంటర్‌లో గురువారం ఆందోళన చేశారు. సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేకల నాగేంద్ర ప్రసాద్, సీనియర్ నాయకులు



సానికొమ్ము నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభు త్వం వంటగ్యాస్, ఆయిల్ ధరలు పెంచి సామా న్యులపై భారాల మోపిందన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే వంట గ్యాస్ సిలిండర్, పెట్రోలు ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బి. వెంకటేశ్వరరావు, ఎస్వీ. భద్రం, పి.శ్రీనివాసరావు, ఎం.చింతయ్య, ఏ.రవి, పి.రామకృష్ణ, ఎస్‌కె.మస్తాన్, పి.తులసిరాణి, ఎం.నాగమణి, ఎం.ఇజ్రాయిల్, కె.రాము, ఎస్‌కె నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు. **విస్సన్నపేట:** వంట గ్యాస్, పెట్రోలు డీజిల్ వంటి ఇంధనపు ధరలు పెంచి కేంద్ర ప్రభుత్వం సామాన్యులపై భారం మోపుతుందని పెంచిన ఇందనపు ధరలు వెంటనే తగ్గించాలని సిపిఎం విస్సన్నపేట మండల కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక బస్టాండ్ సెంటర్ నందు



నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం విస్సన్నపేట మండల కార్యదర్శి విస్సంపల్లి నాగరాజు మాట్లాడుతూ ఇప్పటికే విద్యుత్, నిత్యావసర వస్తువుల ధరలు పెంచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్యులపై భారం మోపాయన్నారు. దీనికి తోడు వంట గ్యాస్ ధర 50 రూపాయలు, ట్రోల్ డీజిల్ ధరలు కూడా పెంచడం వలన ప్రజలపై అధిక భారం మోపిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పులిబళ్ల ఏడుకొండలు, సిఐటియు మండల కార్యదర్శి షేక్ బాషా, నాయకులు రవితేజ, వంశీ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



వ్యసనాలకు బానిసైన బాలలను గుర్తించండి

విజయవాడ: డాన్‌బాస్కో నవజీవన్ ఆధ్వర్యంలో గురువారం పోరంకిలోని శానిటేషన్ వర్కర్స్‌కు కేర్ అండ్ కమ్యూనిటీ ప్రోగ్రాము నిర్వహించారు. ఈ సందర్భంగా నవజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజర్ వసంత కుమారి మాట్లాడుతూ చుట్టు పక్కల ఎవరైనా పిల్లలు స్కూల్‌కి వెళ్లకుండా వ్యాసనాలకు బానిసలై తిరుగుతూ ఉంటే వారిని గుర్తించి పోరంకి ప్రభునగర్‌లోని తమ కార్యాలయంలో తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ వర్కర్స్ మేస్త్రి రమేష్, ఇంచార్జి సరళ, సుజాత పాల్గొన్నారు.

బ్యాటరీ సైకిళ్లు ఇవ్వాలని వినతి


ప్రజాశక్తి-జగ్గయ్యపేట: దివ్యాంగుల, వయో వృద్ధుల సహాయ సంచాలకులు కామరాజును గురువారం విజయవాడలో జగ్గయ్యపేట



నియోజకవర్గం దివ్యాంగుల అధ్యక్షులు వడ్డెపూడి ఉమామహేశ్వరరావు కలిశారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు సంబంధించిన సమస్యలు గురించి చర్చించి జగ్గయ్యపేట నియోజకవర్గంలో 40 మంది దివ్యాంగులకు బ్యాటరీ సైకిల్స్ అవసరమని దానికి సంబంధించిన దరఖాస్తులను ఉమామహేశ్వరరావు సహాయ సంచాలకులు కామరాజుకు అందజేశారు.

గ్రంథాలయానికి నీటి సరఫరా

ప్రజాశక్తి-గంపలగూడెం: మండలంలోని పెనుగొలను గ్రంథాలయం మరుగుదొడ్లకు నీటి సరఫరా లేనందున పాఠకులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. లైబ్రరీ ఇంచార్జ్ జె. శ్రీలత దాతల సహకారంతో 9 వేల రూపాయలు సమకూర్చి నీటి సరఫరా పనులు పూర్తి చేశారు. గ్రామానికి చెందిన విశ్రాంత ఉద్యోగులు రాయల వెంకటేశ్వర్లు రామాల నాగేశ్వరరావుల సహకారంతో పనులు జరిగాయి.



పాడి రైతులకు బోనస్ పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని చిల్లకల్లు పాల కేంద్రంలో పాల ఉత్పత్తిదారుల సమావేశ మందిరంలో చిల్లకల్లు క్లస్టర్ పరిధిలోని 111 పాల సహకార సంఘాలకు 2024-25 ఆర్థిక సంవత్సరంనకు మూడవ విడత బోనస్‌గా రూ.1,73,72,446 విలువ గల చెక్కులను కృష్ణా మిల్క్ యూనియన్ పాలకవర్గ సభ్యులు నెలకుదుటి నాగేశ్వరరావు, చెరుకూరి లవయ్య చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాలక వర్గ సభ్యులు మాట్లాడుచూ పాల కేంద్రాల అభ్యున్నతికి ఆంజనేయులు చేస్తున్న కృషిని చూసి తట్టుకోలేక కొందరు ఆయనపై అపవాదాలు వేస్తున్నారన్నారు. సమితి ప్రతిష్టలను దిగజార్చే ప్రయత్నాలను ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు ఇంజం రామారావు, కోకా వెంకటేశ్వరరావు, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ చల్లా అన్వేష్, చిల్లకల్లు శీతల కేంద్రం మేనేజర్ బి నరేష్ పాల్గొన్నారు.



ఉంగుటూరు మండలంలో...




పెదపారుపూడి మండలంలో...

ప్రకృతి వ్యవసాయం లాభదాయకం : కలెక్టర్

ప్రజాశక్తి-ఉంగుటూరు : ప్రకృతి వ్యవసాయంతో తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు సాధించవచ్చని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. మండలంలోని ఇందుపల్లి గ్రామంలో గ్రామ సచివాలయం వద్ద గురువారం ప్రకృతి వ్యవసాయంపై రైతులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడారు. రసాయనక పద్ధతిలో చేపట్టే వ్యవసాయానికి అధిక పెట్టుబడి పెట్టడంతో పాటు భూసారాన్ని కోల్పోవడం, ఆహారం నీటి కాలుష్యంతో ప్రజలు రోగాల బారిన పడటం వంటి దుష్ప్రభావాలను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఇటీవల జిల్లాలో సంభవించిన బుడమేరు వరదలకు ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో చేపట్టిన పంటల మొక్క వేరు వ్యవస్థ పటిష్టంగా ఉండటంతో ముంపునకు తట్టుకుని నిలబడ్డాయన్నారు. కానీ రసాయనిక ఎరువులను ఉపయోగించి పండించిన పంటలు ఆ సమయంలో పూర్తిగా దెబ్బ తిన్నాయని నాటి సంఘటనలను ఆయన గుర్తు చేశారు. ప్రకృతి వ్యవ సాయం ద్వారా పండించిన పంటలను స్వయం సహాయక సంఘాల సభ్యులు షాపులను ఏర్పాటు చేసి విక్రయించేందుకుని లాభం పొందవచ్చు అని అన్నారు. అన్ని రకాల రసాయనాలు, ఉత్పత్తుల ధరలు పెరుగుదలతో భవిష్యత్తులో రసాయనిక వ్యవసాయం భారం కానున్నది అని అన్నారు. ప్రకతి వ్యవసాయం ఒక నిశ్శబ్ద విప్లవంతో రానున్న రోజుల్లో ప్రజల్లో ఖచ్చితంగా మార్పులు తీసుకొస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తొలుత గ్రామంలో పదేళ్లుగా ప్రకతి వ్యవసాయ పద్ధతిలో వివిధ రకాల పంటలు పండిస్తున్న అభ్యుదయ రైతు కోగంటి శ్రీరామ్ ప్రసాదు ఇంటిని సందర్శించి ప్రకతి వ్యవసాయం తీరును పరిశీలించారు. కె.ఆర్.సి డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, ఏపీ ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ పార్థసారథి, మండల తహసిల్దార్ జై విమలా కుమారి, గ్రామ సర్పంచ్ బండి వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

పెదపారుపూడిలో కూరగాయల సాగు పరిశీలన

ప్రజాశక్తి-పెదపారుపూడి (గుడివాడ) పెదపారుపూడి గ్రామంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన కూరగాయల సాగును కలెక్టర్ డికె బాలాజీ పరిశీలిం చారు. గత తొమ్మిది సంవత్సరాలుగా రెండెకరాలను కౌలుకు తీసుకుని ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో వివిధ రకాల పంటలను పండిస్తున్నట్లు ఆ గ్రామానికి చెందిన మేడికొండ నాగులు కలెక్టర్కు వివరించారు. ప్రధాన పొలంలో వరి సాగు, అదేవిధంగా పొలం గట్టును పెద్దదిగా చేసి దానిపైన వివిధ రకాల కూరగాయలు, పండ్లను ఎలాంటి పురుగుమందులు వాడకుండా కేవలం ఘన జీవామతం, ద్రవ జీవామతం ఉపయోగించి పండిస్తున్నట్లు తెలిపారు. కూరగాయల అమ్మకం ద్వారా వచ్చే రాబడితో వ్యవసాయానికి పెట్టిన పెట్టుబడి తిరిగి వచ్చేస్తుందని, దీనివల్ల సున్నా పెట్టుబడి అవుతున్నట్లు ఆ రైతు వివరించారు. తనకు వస్తున్న లాభాలను చూసి పక్క రైతులు సైతం ప్రకతి వ్యవసాయం వైపు మళ్ళినట్లు తెలిపారు. కె ఆర్ ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, ఏపీ ప్రకతి వ్యవసాయ ప్రాజెక్ట్ మేనేజర్ పార్థసారథి, మండల తహసిల్దారు వై రంగారావు, రైతులు తదితరులు కలెక్టర్ తో పాటు ఉన్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న గ్రామస్తులు

పాఠశాల విలీనాన్ని నిలుపుదల చేయాలని వినతి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండల కేంద్రమైన గుడ్లవల్లేరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల 1 మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల 2 లోకి విలీనం చేయడాన్ని నిలుపుదల చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీకి మండల పరిషత్ కార్యాలయంలో విద్యార్థుల తల్లిదండ్రులు వినతి పత్రాన్ని గురువారం అందజేశారు. ప్రాథమిక పాఠశాల1 లో 3,4,5 తరగతులు చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులను ప్రాథమిక పాఠశాల 2 విలీనం చేయటం వల్ల తమ పిల్లలు ఇబ్బందులు పడతారని అన్నారు. దీనిపై ఆయన స్పందించి పరిశీలిస్తానని తెలిపారు.

పిల్లలకు పాలిచ్చు గది ప్రారంభం



పాలిచ్చు గదిని ప్రారంభిస్తున్న సిడిపిఓ

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం ఆర్టీసీ బస్టాండులో తల్లులు పిల్లలకు పాలిచ్చు గదిని సిడిపిఓ వెంకటలక్ష్మి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండ్ లో నిత్యం వందలమంది ప్రయాణికులు వస్తూ ఉంటారని, వారిలో తల్లులు పిల్లలకు పాలు ఇవ్వడానికి ఆర్టీసీ అధికారులు ప్రత్యేకంగా ఒక గదిని అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు చెప్పారు. ఇకపై తల్లులు ఏ విధమైన ఇబ్బంది పడకుండా గదిలో తమ పిల్లలకు పాలు ఇవ్వవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పద్మావతి, అధికారులు పాల్గొన్నారు.

త్వరలో ఎదురుమొండివారధి పనులు ప్రారంభం



ఆర్అండ్‌బి సిఈ కలిసి కృతజ్ఞతలు తెలుపుతున్న విక్కుర్తి

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఎంతో కాలంగా ఎదురుమొండి దీవుల ప్రజల కల నెరవేరనున్నదని రూ 109 కోట్లతో రూపాయలతో త్వరలో పనులు ప్రారంభ కానున్నట్లు ప్రముఖ పారిశ్రా మికవేత్త విక్కుర్తి వెంకట శ్రీనివాస్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లా డారు. ఈ మేరకు ఆర్ అండ్ బి సిఈని కలసి కతజ్ఞతలు తెలిపి నట్లు శ్రీనివాస్ చెప్పారు ఎదురు మొండి దీవుల నుండి ఏటి మొగ వరకు వారధి నిర్మించాలని ఇక్కడ ప్రజలు దశాబ్దాలుగా కోరుతుండగా నాబార్డ్ ఇందుకోసం 109 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని అయితే రెండుసార్లు టెండర్లు పిలిచిన ఎవరు ముందుకు రాకపోవడంతో గత నెలలో తాను ఆర్ అండ్ బి సీఈ నయిములను కలసి ఇక్కడ పరిస్థితులు వివరించానని శ్రీనివాస్ తెలిపారు. ఎదురుమండి వాసు లు వారధి లేక పడుతున్న ఇబ్బందులను అదేవిధంగా అవనిగడ్డ కోడూరు రహదారి పనులు మధ్యలో నిలిచిపోవడంతో ప్రయాణికులు పడుతున్న ఇబ్బందుల గురించి సీఈకి వివరించగా ఆయన వెంటనే స్పందించి కోడూరు రహదారి పనులు వెంటనే ప్రారంభించాలని అధికారులకు కాంట్రాక్టర్లకు ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. దీనితో పాటు ఎదురు మొండి వారధి విషయాన్ని ప్రత్యేకంగా తీసుకొని కాంట్రాక్టర్లు టెండర్లలో పాల్గొనేలా ఒప్పిస్తానని హామీ ఇచ్చారని, అందులో భాగంగా ఇటీవల టెండర్లు పిలవగా వల్లపనేని కన్స్ట్రక్షన్ సంస్థ ఎండి వల్లభనేని వెంకటేశ్వరరావు టెండర్ దక్కించుకున్నారని శ్రీనివాస్ తెలిపారు. ఎదురు మొండి వారధి నిర్మాణ పనులు త్వరలో ప్రారంభమవుతాయని, శ్రీనివాస్ అన్నారు.

ఆక్రమణలు తొలగించకపోతే చర్యలు : తహశీల్దార్

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం పట్టణంలోని ఆగిరిపల్లి రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలు తొలగించాలని, దానికి రెండు రోజులు డెడ్‌లైన్ పెడుతున్నట్లు తహసిల్దార్ వెంకట శివయ్య చెప్పారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో ఆక్రమణదా రులతో సమావేశం నిర్వహించారు. ఆగిరిపల్లి రోడ్డును పూర్తిస్థాయిలో అభివద్ధి చేయడం జరుగుతుందని, దానికి అందరూ వ్యాపారులు సహకరించాలన్నారు. రోడ్డుకు రెండు వైపులా డ్రైనేజీకి బయట ఉన్న ఆక్రమణలన్నీ శనివారం నాటికి పూర్తిగా తొలగించాలని ఆదేశించారు. అలా చేయకపోతే ఆదివారం ప్రోక్లైన్ తీసుకువచ్చి తామే తొలగిస్తామని హెచ్చరించారు. ఓ వ్యాపారి తాము వేల రూపాయలు అద్దెలు కడుతున్నామని చెప్పగా తహసిల్దార్ ఆగ్రహానికి లోనయ్యారు. మీరు అద్దెలు ఎవరికి కడుతున్నారు? ప్రభుత్వానికి ఏమైనా కడుతున్నారా? బిల్డింగ్ ఓనర్‌కి కడుతూ ప్రభుత్వ స్థలంలో ఆక్రమణలు పెట్టి వ్యాపారాలు చేస్తే సరిపోతుందా ప్రశ్నించారు. అభివృద్ధి విషయంలో ఎవరిని ఉపేక్షించేది లేదన్నారు. అందరూ సామరస్యంగా ఉండి ఆక్రమ ణలు మొత్తం మీరే తొలగించి సహకరించాలన్నారు. రెండు రోజుల్లో ఈ పని పూర్తి అవ్వాలని చెప్పారు. అదేవిధంగా జాతీయ రహదారికి రెండువైపులా డ్రైనేజీ ఎదుట ఉన్న ఆక్రమణలు కూడా తీసివేయాలన్నారు.

రాయితీపై వ్యవసాయ పరికరాలు

ప్రజాశక్తి-ఘంటసాల : వ్యవసాయ ఇంజినీరింగ్ అధికారులు నిపుణులు సూచించిన ప్రమాణాలకు అనుగుణంగా తయారు చేయబడిన వ్యవసాయ యంత్ర పరికరాలును చిన్న, సన్నకారు రైతులకు రాయితీపై అందజేస్తున్నట్లు వ్యవసాయ అధికారి కె.మురళీ కష్ణ తెలిపారు. ఈ పథకం ద్వారా బాటరీ స్ప్రేయర్లు, తైవాన్ స్ప్రేయర్లు, కల్టివేటర్లు, గట్లు మెషిన్, బూమ్ స్ప్రేయర్లు, విత్తనాలు నాటే యంత్రం, పవర్ వీడర్, పవర్ టిల్లర్, చెట్లు నరికే యంత్రం,దమ్ము చక్రాలు అందజేస్తామన్నారు. కావాల్సిన రైతులు పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్, ట్రాక్టర్ సహాయంతో నిడిచే యంత్ర పరికరంలకు ఆర్ సి బుక్ నకలు తో సంబంధిత రైతు సేవ కేంద్రంను సంప్రదించాలన్నారు.

మున్సిపల్ కార్యాలయం ముందే దుర్వాసన



ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : మచిలీపట్నం నగర పాలక సంస్థ గేటు ముందే తీవ్ర దుర్గం ధం వెదజల్లుతూ పారుతున్న డ్రైనేజీ వల్ల కార్యాలయానికి వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారు. కార్యాల యంలో అడుగు పెట్టాలంటే ప్రజలు లాంగ్ జంప్ ప్రాక్టీస్ చేయాల్సి వస్తుంది. కనీసం డ్రైనేజీ పై సిమెంట్ బల్లలు వేసి పరిస్థితిని మెరుగుపరచాలని మచిలీపట్నం ప్రజలు డిమాండ్ చేస్తున్నారు .

వైభవంగా బ్రహ్మోత్సవాలు

- నేడు భారీ అన్న సమారాధన



కళ్యాణ కర్తలుగా పాల్గొన్న దంపతులు

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : స్థానిక బచ్చు పేట వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతు న్నాయి. గురువారం రాత్రి శ్రీనీల భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి అమ్మవార్ల కళ్యాణం వేద పండితులు ముత్తేవి శేష భట్టాచార్యులు, అగ్నిహొత్రం చక్రధరా చార్యులు, గోవర్ధన అనిల్ కుమార్ ఆచార్యులు, వేదాంతం తారకా చార్యులు బృందం అత్యంత వైభవంగా నిర్వహించారు. కళ్యాణ కర్తలుగా దంపతుల పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి సమ్మెట ఆంజనేయ స్వామి పర్యవేక్షణలో సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం దేవాలయ ప్రాం గణంలో భారీ ఎత్తున అన్న సమారాధన కు ఏర్పాట్లు చేస్తున్నారు.

నూతన చట్టాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

- రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. కేశవరావు



మాట్లాడుతున్న కేశవరావు

ప్రజాశక్తి - గుడివాడ : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన చట్టాలకు వ్యతిరేకంగా ప్రతిఒక్కరూ ఉద్యమించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు వై కేశవరావు పేర్కొన్నారు. గురువారం స్థానిక సుందరయ్య భవనంలో జిల్లా రైతు కార్యకర్తల విస్తృత సమావేశం శ్రీమన్నారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వై కేశవరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పాత మూడు నల్ల చట్టాల స్థానంలో కొత్త చట్టాలను తెచ్చిందని, అవి ఇంకా ప్రమాదకరమైనవని అన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా దేశవ్యాప్త సమావేశం ఈనెల 23వ తేదీన ఢిల్లీలో జరుగుతుందన్నారు. గతంలో జరిగిన రైతు ఉద్యమాల కంటే పెద్ద ఎత్తున అన్ని రాష్ట్రాల్లో ఈ ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన చట్టాలకు వ్యతిరేకంగా మరింత పెద్ద ఉద్యమాన్ని నడపవలసిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మిర్చి తదితర పంటలకు మద్దతు ధర కల్పించడంలో విఫలమైందన్నారు. అనంతరం నూతనంగా జిల్లా అధ్యక్షులుగా కోసూరి శివ నాగేంద్రంను, జిల్లా ఆఫీస్ బేరర్‌గా యద్దనపూడి మధుని ఎన్నుకున్నారు. మినిములు క్వింటాలుకి రూ.9, 000లు ఇవ్వాలని, పంట, మురుగు కాలువలలో సకాలంలో సక్రమంగా తవ్వాలని, అందుకు అవసరమైన నిధులు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని, బుడమేరు, చంద్రయ్య డ్రైన్ ముంపు నివారణకు సమగ్ర సత్వర చర్యలు చేపట్టాలని తదితర విషయాలపై తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం కష్ణాజిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై నరసింహారావు, రైతులు పాల్గొన్నారు.

సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన

ప్రజాశక్తి-కంచికచర్ల: స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో సేందూరియ వ్యవసాయం పై గురువారం అవగాహన కర్యకూరమం



నిర్వహించారు. ప్రకతి వ్యవసాయం లో భాగంగా రసాయన ఎరువులు వాడకుండా, సేంద్రీయ వ్యవసాయం సాగు వల్ల కలిగే ప్రయోజనాలపై ఏపీఎం బీ శ్రీనివాసరావు అవగాహన కల్పించారు. సేంద్రయ వ్యవసాయం వల్ల పంటల దీగుబడి ఆశాజనకంగా ఉంటుందన్నారు. దీనికి తోడు పెట్టుబడి ఆదాతో పాటు, ప్జలకై ఆరోగ్యకరంగా ఉంటుందన్నారు. ప్రతి రైతు సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గ చూపేలా ఆయా శాఖల అధికారులు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ప్రసాద్, అంజిరెడ్డి పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు జీతాలు చెల్లించాలి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రిలో స్వీపర్లుగా పని చేస్తున్న ఆరుగురు పారిశుధ్య కార్మికులకు గత నాలుగు నెలలుగా జీతాలు చెల్లించడంలేదని, జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ సుహాసిని జోక్యం చేసుకుని వారికి జీతాలు చెల్లించేలా చూడాలని మున్సిపల్ కౌన్సిలర్ వట్టెం మనోహర్ కోరారు. అలాగే కార్మికులకు కనీస వేతనం 18 నుంచి 20 వేల రూపాయలు ఇవ్వాలని కలెక్టర్, డిఎంహెచ్‌ఓలకు విజ్ఞప్తి తచేశారు. జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి నేషనల్ హైవేకు దగ్గరగా ఉండటం వల్ల ప్రభుత్వాసుపత్రికి ఎక్కువ మంది వచ్చే అవకాశం ఉందని, ఆసుపత్రిలో మౌలిక వసతులు కల్పించాలని కోరారు.

సత్తెమ్మతల్లి జాతర మహోత్సవాలు

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ మండలం అంబారుట గ్రామంలో సత్తెమ్మ తల్లి ఆలయంలో అమ్మవారిజాతర మహోత్సవాలు రెండో రోజు గురువారం నందిగామ, జగ్గయ్యపేట ఎమ్మెల్యేలు తంగిరాల సౌమ్య, శ్రీరామ్ రాజగోపాల్ లు శ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ ప్రభల ఊరేగింపు, గ్రామ మహిళలు గ్రామ బోనాలు, సత్తెమ్మ తల్లి కి సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు.ఆల ఈవో గెల్లి హరి గోపీనాథ్ బాబు, ఉత్సవ కమిటీ సభ్యుడు మంచాల మాధవరావు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-తిరువూరు: ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఆత్మహత్య చేసుకున్న కానిస్టేబుల్ కుటుంబానికి పోలీసులు రూ.50 వేలు ఆర్థిక



సహాయం అందజేశారు. తిరు వూరు కు చెందిన చిల్లపల్లి శ్రీనివాసరావు(36) వత్సవాయి పోలిస్ స్టేషన్ లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్య సమస్య కూడా తోడవడంతో మనస్తా పానికి గురైన శ్రీనివాసరావు గంలగూడెం మండ లం, తోటమా లలో నివాసం ఉంటున్న ఇంటిలో బుధవారం ఆత్మహత్య చేసుకున్నారు. కేసు నమోదు అనంతరం గురువారం తిరువూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం మతదేహాన్ని తిరు వూరులో సుందరయ్య కాల నీలో తండ్రి ఇంటి వద్దకు తరలించారు. సిఐ గిరిబాబు, ఎస్సై సత్యనారాయణ సిబ్బంది మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

పోషకాహారంపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: మైలవరం ఐసిడిఎస్ ప్రాజెక్టు ఈలప్రోలు సెక్టార్ పరిధిలోని 24 అంగన్వాడీ కేంద్రాలలో పోషన్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. మొదటి 1000 రోజుల పర్యవేక్షణ



గురించి వివరించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ జీ రమాదేవి కొండపల్లి కుమ్మరి బజార్ అంగన్వాడీ కేంద్రంలో ఆహారంలో వైవిధ్యం, కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వడం మరియు అనుబంధ పోషకాహార పద్ధతులపై బాలింతలకు అవగాహన కల్పించారు. కేవలం తల్లిపాలు ఇవ్వడంపై దృష్టి సారించాలని అవగాహన కల్పించారు. అనంతరం పోషన్ పక్వాడా ర్యాలీ నిర్వహించారు.

పేదలకు గుదిబండ



ప్రజాశక్తి-మైలవరం: గ్యాస్ ధర పెంపుతో ప్రజలపై పెనుబారం పడినట్లు అయింది. నిత్యవసర వస్తువుల ధరలు నింగి నంటుతుంటే మరోపక్క కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలను పెంచుతూ ప్రజలపై మోయలేని భారాన్ని మోపుతుంది. గ్యాస్ తో పాటు పెట్రోల్ ధరలను కూడా పెంచడంతో సామాన్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పెంచిన గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని సిపిఎం ఆధ్వర్యంలో పలుచోట్ల నిరసనలు వ్యక్తం చేస్తున్నారు.

కట్టెపుల్లలే నయం..

ఒకప్పుడు గృహాలలో పాలు కాఫీ దగ్గరనుంచి అన్నింటికీ కట్టేపుల్లాలని వినియోగించేవారు.రాను రాను కట్టెపుల్లల వాడకం తగ్గి దానిస్థానంలో గ్యాస్ వాడకం పెరిగింది. ఒకప్పుడు 300 నుంచి 400 లోపే ఉండే గ్యాస్ బండ రానురాను పెరుగుతూ పోయింది. ప్రస్తుతం రూ.825 ఉండగా తాజాగా 50 రూపాయలు ప్రభుత్వం పెంచడంతో రూ.875 అయింది.

మరో 50 అదనంగా వసూలు

గ్యాస్ బండ బుక్ చేసిన తర్వాత ఇంటికి తీసుకువస్తే డబ్బులు ఇవ్వనవసరం లేదని ఒక పక్క చెబుతున్న.. మరో పక్క దూరాన్ని బట్టి 50 నుంచి వంద రూపాయలు వరకు డెలివరీ బాయ్స్ వసూలు చేస్తున్నారని గ్యాస్ వినియోగదారులు వాపోతున్నారు. గ్యాస్ బండ ఇంటికి చేరే సమయానికి వెయ్యి రూపాయల వరకు చెల్లించాల్సి వస్తుందని వాపోతున్నారు. ప్రభుత్వాలు ప్రజా సంక్షేమం పట్టించుకోవడంలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పెంపును ఉపసంహరించుకోవాలి

చాట్ల సుధాకర్, సిపిఎం మైలవరం మండల కార్యదర్శి




పెట్రోల్, గ్యాస్ రేట్లను పెంచిన ప్రభుత్వం వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలి. పదేపదే గ్యాస్ పెట్రోల్ ధరలను పెంచడం వలన ఆ భారం మధ్యతరగతి సామాన్యులపై పడుతుంది. కేంద్ర ప్రభుత్వం పేదలపై బారాలను మోపి కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవహరిస్తుంది.

కీలుబొమ్మగా కేంద్రం

రావూరి రమేష్ బాబు,

మైలవరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు



కేంద్ర ప్రభుత్వం బడాబడా పారిశ్రామికవేత్తల చేతుల్లో కీలుబొమ్మగా మారి కార్పోరేట్లకు లబ్ధి చేకూర్చేందుకు ప్రయత్నం చేస్తుంది. అంతేతప్ప సామాన్యులకు కేంద్ర ప్రభుత్వం చేసింది ఏమీ లేదు.

గ్యాస్ బండ కొనాలంటే ...

అన్నపూర్ణమ్మ, గృహిణి, మైలవరం



గ్యాస్ బండ కొనాలంటే వెయ్యి రూపాయలు పెట్టాల్సి వస్తుంది. వామ్మో గ్యాస్ బండ దీనికంటే కట్టెపుల్లలే నయం. ఒకవైపు నిత్యవసర సరుకుల ధరలు పెరిగి కొనలేని పరిస్థితి ఉంటే ఇప్పుడు గ్యాస్ బండ ధర పెంపుతో పిడుగు పడ్డట్టు అయింది.

విద్యార్థులు నైపుణ్యం పెంచుకోవాలి



ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: విద్యార్థులు తమ నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకోవాలని, నిరంతరం స్వయం అభ్యాసకులుగా ఉండాలని పలువురు వక్తలు సూచించారు. పీబీ సిద్ధార్థ కళాశాలలోని డేటా సైన్స్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగం ఆధ్వర్యంలో "న్యూరల్ టోర్నాడో" అనే శాస్త్రీయ, సజనాత్మక కార్యక్రమాన్ని గురువారంనాడు సిద్ధార్థ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న హెచ్‌సీఎల్ సంస్థలో నెట్‌వర్కింగ్ టెక్నాలజీ నిపుణుడు డాక్టర్ వి.రామకష్ణ, ఇండియన్ సర్వర్స్ సీఈవో డి.సాయి సతీష్‌లు మాట్లాడుతూ, విద్యార్థుల మేధస్సును వెలికితీసేలా కత్రిమ మేధస్సులో చోటుచేసుకుంటున్న తాజా పరిణామాలను వివరించారు. కత్రిమ మేధస్సుతో అభివద్ధి చేసిన ఆర్టిఫిషియల్ డీఎన్ఏ గురించి వివరించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో భాగంగా వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొని టెక్నికల్ మరియు నాన్-టెక్నికల్ ఈవెంట్స్‌లో తమ ప్రతిభను ప్రదర్శించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ వేమూరి బాబూరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.మనోరంజని, డీన్ ప్రొఫెసర్ రాజేష్ సి జంపాల, డేటా సైన్స్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగాధిపతి డాక్టర్ ఉదయశ్రీ కొంపల్లి, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ కావూరి శ్రీధర్, వివిధ కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పోటీల్లో టెక్నికల్ ఈవెంట్ "స్నేక్ అండ్ లాడర్స్", షార్ట్ ఫిల్మ్ కాంటెస్ట్ విజేతలు సిద్ధార్థ మహిళా కళాశాల విద్యార్థులు నిలవగా, రిటైల్ క్వెస్ట్ విజేతలుగా కేబిఎన్ కళాశాల విద్యార్థులు నిలిచారు. కార్యక్రమం విద్యా, సాంకేతిక ప్రతిభ మరియు ఆవిష్కరణలకు వేదికగా నిలిచి, ఏఐ మరియు సైబర్ సెక్యూరిటీ యొక్క రోజువారీ జీవితంలో ప్రాముఖ్యతను మరోసారి ఆవిష్కరించింది.

మామిడితోట పరిశీలన

ప్రజాశక్తి-రెడ్డిగూడెం : ఇటీవల సంభవించిన గాలి వాన వల్ల నష్టపోయిన మామిడి తోటలను కూటమి నేతలు పరిశీలించారు. ఎమ్మెల్యే వసంత వెంకట కష్ణ ప్రసాదు ఆదేశాల మేరకు అధికారులు, కూటమి నేతలు పంటను పరిశీలించారు. రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి, రామినేని వీరస్వామినాయుడు, అశోక్ రెడ్డి సుబ్బారెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శక్తి యాప్‌పై అవగాహన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు శక్తి యాప్ మరియు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట ఎస్సై రాజు, కౌన్సిలర్ జి నాగరాజు, ఎస్ఎంసి చైర్మన్ సిహెచ్ శ్రీలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏ లక్ష్మి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇటీవల యురేకా సైన్స్ ఎక్స్పోలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.

వైకుంఠపురం బ్యారేజీ నిర్మాణంతో

కృష్ణానదిపై ఎత్తిపోతలకు శాశ్వత పరిష్కారం

ప్రజాశక్తి-నందిగామ: చందర్లపాడు మండలం కాసరబాద గ్రామంలో డా కె.యల్.రావు ఎత్తిపోతల పథకం వద్ద ఏర్పాటు చేసిన నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల ఎత్తిపోతల పథకాల సమస్యలపై ఏర్పాటు చేసిన చర్చావేదిక కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నాగార్జునసాగర్ లాల్ బహదుర్ కెనాల్ ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ కోట వీరబాబు మాట్లాడుతూ కష్ణా నదికి ఇరువైపులా ఉన్న పెద్దకూరపాడు, మంగళగిరి, నందిగామ,జగ్గయ్యపేట నియోజకవర్గాలలో ఉన్న సాగునీటి ఎత్తిపోతల పథకాల కు నీరులేక రైతాంగం ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, దీనికి శాశ్వత పరిష్కారం వైకుంఠపురం- దాములూరు బ్యారేజీ నిర్మాణము మాత్రమేనని ఉద్ఘాటించారు. దీనికి తోడు 17వేల ఎకరాలకు నీరు అందించనున్న వేదాద్రి- కంచెల ఎత్తిపోతల పథకంతో పాటు ఉస్తేపల్లి నుండి ఏటూరు వరకు కష్ణానదిలో సప్లై ఛానల్ త్రవి నాలుగు నియోజకవర్గాల రైతాంగాన్ని కాపాడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర సాగునీటి సంఘాల అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణ మాట్లాడుతూ ముత్యాల నుండి విజయవాడ వరకు టూరిజం అభివద్ధి చేయవచ్చన్నారు. ప్రకాశం బ్యారేజి ఎగువన, పులిచింతల ప్రాజెక్టు దిగువ ఉన్న నందిగామ నియోజకవర్గంలోని ఎత్తిపోతల పథకాల క్రింద సాగులో ఉన్న సుమారు 50 వేల ఎకరాలను రక్షించడానికి తక్షణ చర్యల క్రింద పులిచింతల ప్రాజెక్టు నుండి నిత్యం నాలుగు వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని, నియోజకవర్గంలోని కొన్ని ఎత్తిపోతల పథకాలు పాక్షికంగా పనిచేస్తున్నాయని మరికొన్ని పూర్తిగా మరుగున పడ్డాయని వాటిని వెంటనే మరమ్మతులు చేయించి పూర్తిస్థాయి ఆయికట్టుకు నీరు అందించాలని కోరారు. చందర్లపాడు మండలం ఉస్తేపల్లి వద్ద నుండి ఏటూరు వరకు కృష్ణానదిలో సప్లయి చానల్ ఏర్పాటు చేయటం శాశ్వత పరిష్కారం క్రింద దాములూరు వైకుంఠం బ్రిడ్జి నిర్మాణం చేయటం వంటి చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘ నాయకులు రావూరి రమేష్, ఏపీ ఐడీసీ ఈఈ రత్నరాజు, రిటైర్డ్ డిఈ జగదీష్, అట్లూరి వెంకటేశ్వరరావు, చందర్లపాడు మండల టిడిపి అధ్యక్షులు మేకల సుధాకర్, జనసేన మండల అధ్యక్షుడు వడ్డెల్లి సుధాకర్, కాసరబాద డాక్టర్ కేఎల్‌రావు ఎత్తిపోతల పథకం అధ్యక్షులు వాసిరెడ్డి సాంబశివరావు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కోట వీరబాబు

రెవెన్యూ సేవలకు నిర్ణీత రుసుము మాత్రమే చెల్లించాలి

ప్రజాశక్తి కోడూరు : రెవెన్యూ సేవల కోసం దరఖాస్తు చేసుకొనుటకు ప్రభుత్వం నిర్ణయించిన రుసుము మాత్రమే చెల్లించి దరఖాస్తులు చేసుకోవాలని కోడూరు మండల తాసిల్దార్ శ్రీను నాయక్ తెలిపారు. గురువారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద పాత్రికేయులతో మాట్లాడుతూ మండల పరిధిలోని సచివాలయాల వద్ద మీసేవ కేంద్రాల వద్ద పట్టాదారు పాసుబుక్కుల కోసం ,అడంగల్ కరప్షన్ కోసం ,భూముల రిసర్వే కోసం, ఆర్ ఓ ఆర్ వంటి సేవల కోసం దరఖాస్తు చేసుకునేవారు ప్రభుత్వం నిర్ణయించిన రుసుము మాత్రమే చెల్లించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరలకంటే అదనంగా ఎవరైనా వసూలు చేసిన ఎడల వారిపై తగు చర్యలు చేపడతామని హెచ్చరించారు. **ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ :** మండలంలోని అన్ని గ్రామ సచివాలయములు, మీ-సేవా కేంద్రాల వద్ద రెవిన్యూ సర్వీసులు కోసం దరఖాస్తు చేసుకొనుటకు పౌరులు ప్రభుత్వం నిర్దేశించిన రుసుమ మాత్రమే చెల్లించవలెనని మచిలీపట్నం నార్త్ తహసీల్దార్ నాగభూషణం వక ప్రకటనలో తెలిపారు. పట్టాదారు పాస్ బుక్ 150 రూపాయలు, డూప్లికేట్ పట్టాదారు పాస్ బుక్150 రూపాయలు, అడంగల్ సవరణ 50 రూపాయలు, అడంగల్ సవరణ (పట్టాదారు పాస్ బుక్ తో కలిపి 150 రూపాయలు, భూమి సర్వే(ఎఫ్ లైన్)550 రూపాయలు, ఆర్ ఓ ఆర్ ఐ బి 40 రూపాయలు, కంప్యూటర్ అడంగల్ 40 రూపాయలు మాత్రమే చెల్లించాలన్నారు. **ప్రజాశక్తి-నందివాడ :** కలెక్టర్ జారీ చేసిన ఉత్తర్వులు ప్రకారం నందివాడ మండల పరిధిలోని 22 రెవిన్యూ గ్రామాల ప్రజలు వారసత్వము, కొనుగోలు లేదా గిఫ్ట్ గా పొందిన భూములను ఆన్లైన్‌లో నమోదు చేసుకునేందకు ప్రభుత్వం నిర్దేశించిన రుసుంలు మాత్రమే చెల్లించాలని తహసీల్దార్ గురుమూర్తిరెడ్డి తెలిపారు. మీ-సేవ సెంటర్లలో లేదా గ్రామ సచివాలయాల్లోలలో పైన పేర్కొన్న ఛార్జీలకు మించి అధిక రుసుములు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు.



నోటుపుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-ఉంగుటూరు : ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఉంగుటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏఎంసీ చైర్మన్ పులి శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్లస్ టు లోని ఇంటర్ విద్యార్థులకు గురువారం నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాభివద్ధికి ప్రభుత్వం అనే కార్యక్రమాలు చేపట్టి అమలు చేస్తుందని వాటిని వినియోగించుకుని విద్యార్థులు బాగా చదివి తమ లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని సిహెచ్ అనిత, సి ఆర్పీ ఎన్ కవిత శ్రీ పాల్గొన్నారు.

తల్లిపాలతో బిడ్డకు ఎంతో మేలు



ఉంగుటూరు మండలంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



మొవ్వ మండలంలో అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-మొవ్వ : బిడ్డకు తల్లిపాలు ఎంతో శ్రేష్టమని ఐసిడిఎస్ సూపర్వైజర్స్ కె ఎస్ కళ్యాణి, యేనుగు పుణ్యవతి తల్లులకు సూచించారు. 8 నుంచి 22 వరకు జరిగే పౌష్టికాహార పక్షోత్సవంలో భాగంగా గురువారం మండలంలోని పెదపూడి 3, కూచిపూడి 4, మొవ్వ 4, అంగన్వాడి కేంద్రాలలో పౌష్టికాహారంపై తల్లులకు, గర్భిణీలకు సూపర్వైజర్స్ అవగాహన కల్పించారు. బిడ్డ పుట్టిన దగ్గర నుండి తల్లిపాలు ఇవ్వాలని సకాలంలో బిడ్డకు వ్యాక్సిన్ వేయించాలని, గర్భిణీ స్త్రీలు అంగన్వాడీ కేంద్రంలో పేరు నమోదు చేయించుకుని తద్వారా అందించే పౌష్టికాహారం సద్వినియోగం చేసుకోవాలని సూపర్వైజర్స్ సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు సిహెచ్ నాగమణి, ఆర్ నాగమణి, నెరుసు గోపి తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి-ఉంగుటూరు : గర్భం దాల్చిన నాటి నుండి బిడ్డకు రెండు సంవత్సరాల వయసు వచ్చేంతవరకు అనునిత్యం సంరక్షించుకోవాల్సిన బాధ్యత తల్లిపై ఉంటుందని తేలప్రోలు సర్పంచి లాం ధిభోర అన్నారు. గన్నవరం ఐసిడిఎస్ అధ్వర్యంలో మండలంలోని తేలప్రోలు సచివాలయంలో పౌష్టికాహార పక్షోత్సవం కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సర్పంచి ధిభోర మాట్లాడుతూ పిల్లల సంరక్షణ తల్లిదండ్రుల బాధ్యత అని అన్నారు. సూపర్వైజర్ బి పద్మా దేవి మాట్లాడుతూ గర్భస్థ దశ నుండి రెండు సంవత్సరాల వయసు వరకు సంరక్షణపై శ్రద్ధ వహించాలన్నారు. తొలుత గ్రామ పంచాయతీ ఏరియాలో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వింత శ్రీనివాస రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి ఎన్ రాజేంద్రప్రసాద్, ఆయుర్వేద వైద్యులు డాక్టర్ సునీత, డాక్టర్ ప్రచేతన్, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** ఆహారం వైవిద్యం కేవలం తల్లిపాల వల్లే సాధ్యమౌతుందని ఐసిడియస్ అధికారిణి విజయఫ్లారెన్స్ పేర్కొన్నారు. గురువారం స్థానిక పెద్దఎరికిపాడులోని ప్రైమరీ పాఠశాల అంగన్‌వాడీ కేంద్రలో ఈ నెల 8నుండి 22వ తేది వరకు జరిగే పౌష్టికాహార పక్షోత్సవాల్లో భాగంగా గర్భణీని, బాలింతలకు ఆహారం అలవాటుపై అవగాహన సదస్సును ఐసిడియస్ సూపర్‌వైజర్ జయంతి, ఎంఎస్‌కె రాఘవేణిలతో కలసి సిడిపిఓ విజయఫ్లారెన్స్ మాట్లాడుతూ బాలింతలు, గర్భిణులు ఆహారం పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. బాలింతలు మొదటి 6నెలల వరకు బిడ్డకు తల్లి పాలు అందించాలన్నారు. పోషకాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ పెద్దఎరికి పాడు-1 ప్రమీళారాణి, -2 నవ్య, ఎం.లలితమణి, ఎఎన్ఎం భవానీ, బాలింతలు, గర్భణీ స్త్రీలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ :** మచిలీపట్నం మండలం కానూరు పంచాయతీలోని పెద్దకానూరు అంగన్వాడీ సెంటర్‌లో కష్ణ జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ ఆధ్వర్యంలో గురువారం పోషన్ పక్వాడా నిర్వహించారు. జనసేన పార్టీ ఇంచార్జి దివి మహేష్ , పంచాయితీ సెక్రెటరీ వెంకటేశ్వరరావు, సీడీపీఓ సూపర్వైసర్ లక్ష్మి, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.



గుడివాడ మండలంలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

తడి పొడి చెత్త సేకరణ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని చంద్రాల గ్రామంలో గురువారం తడి చెత్త పొడి చెత్త గహాల నుండి విడివిడిగా సేకరించారు.ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి సిహెచ్ రాజేష్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి తడి చెత్త పొడి చెత్తను విడివిడిగా సేకరించి వాటి ద్వారా పంచాయతీకి ఆదాయం వచ్చే రీతిలో పనులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే సింగలూరు గ్రామంలో భాగ్య విధాత చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ బండార్ శ్యామ్ కుమార్ గ్రామస్తులకు తడి చెత్త పొడి చెత్త సేకరణ పై తగు సలహాలు సూచనలు అందించి ఆ గ్రామంలో శుభ్రత గ్రామంగా



తీర్చిదిద్దేలా చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నందం శ్రీనివాసరావు, పంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు



సిసి రోడ్డు, డ్రైనేజీ ప్రారంభం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం నియోజకవర్గం లోని రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. విజయవాడ రూరల్ మండలం రామవరపాడు గ్రామంలోని సిండికేట్ బ్యాంక్ కాలనీలో నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్డు డ్రైనేజీలను గురువారం ఎమ్మెల్యే యార్లగడ్డ ప్రారంభించారు. ఈ సందర్భంగా సిండికేట్ బ్యాంక్ కాలనీ రామాలయం వీధి ఎన్టీఆర్ పార్కు రోడ్డు తదితర ప్రాంతాల్లో పర్యటించిన ఆయన ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వెంకట్రావ్ మాట్లాడుతూ గ్రామాల్లోని అధ్వాన్న రహదారులను పునర్నిర్మిస్తున్నామని, డ్రైనేజీలు అభివద్ధికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. నియోజకవర్గ టిడిపి పరిశీలకులు వడ్రాణం హరిబాబు, టిడిపి నాయకులు కొల్ల ఆనంద్ కుమార్, గ్రామ సర్పంచ్ నబిగానికొండ, పట్టపు చంటి, ఉపసర్పంచ్ నాగరాజు, బొమ్మసాని అరుణ, రవి తదితరులు పాల్గొన్నారు.



వక్ఫ్ చట్ట సవరణకు వ్యతిరేకంగా ర్యాలీ

ప్రజాశక్తి-కంకిపాడు : వక్ఫ్ భూములు ఆస్తులపై ప్రభుత్వం చట్టం చేయడాన్ని నిరసిస్తూ బిసి, ఎస్‌సి సంఘాల మద్దతుతో ఆటోనగర్ నుండి పెనమలూరు కంకిపాడు ఉయ్యూరు మీదుగా మచిలీపట్నం వరకు పాదయాత్రగా వెళ్లి కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా కేంద్రం తీరు పై నిరసన గా నినాదాలు చేస్తూ ముస్లీం సోదరులు బందరుకు ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. పెనమలూరు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త దేవభక్తుని చక్రవర్తి ర్యాలీలో పాల్గొని, సంఘీభావం తెలిపి మద్దతు ప్రకటించి కంకిపాడు మీదుగా ర్యాలీ వెంట నడిచారు. రాష్ట్ర ముస్లీం సంయుక్త వేదిక అధ్యక్షుడు అతిక్ మహ్మద్, సిపిఎం పెనమలూరు మండల కార్యదర్శి ఖాసిం, ఖుద్దాన్ సాబ్, మైనార్టీ సభ్యులు జాన్ పాల్, అరు ణ్ బాబు పాల్గొన్నారు. గురువారం సాయంత్రం ఉయ్యూరులో బసచేసి, శుక్రవారం కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించనున్నారు.

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-చల్లపల్లి : రావెళ్ల కృష్ణ సేవాసమితి నిర్వాహకులు, ఆర్కె కన్వెన్షన్ అధినేత రావెళ్ల ఉదయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా గురువారం వేసలో దాహార్తి తీర్చేందుకు పరిధిలకు మజ్జిగ పంపిణీ చేశారు. మండల పరిధిలోని చల్లపల్లి బస్టాండ్ సెంటర్, లక్ష్మీపురం సెంటర్లో ప్రజలకు సేవాసమితి యువకులు మజ్జిగ పంపిణీ చేశారు.



బడిఈడు పిల్లలు పాఠశాలలో చేరిక



తోట్లవల్లూరు మండలంలో...



మచిలీపట్నం నార్త్ మండలంలో...

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : అంగన్వాడి పాఠశాలకు వెళ్లి ఐదు సంవత్సరాలు దాటిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో ఒకటవ తరగతిలో చేర్చడానికి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. విజయశ్రీ గురువారం ఇంటింటికి తిరిగారు. ప్రభుత్వ పాఠశాల ప్రాధాన్యత పిల్లల తల్లిదండ్రులకు వివరించి ఐదుగురు పిల్లలను పాఠశాలలో చేర్పించారు. ఎన్రోల్మెంట్ డ్రైవ్‌లో భాగంగా సౌత్ వల్లూరు మెయిన్‌లో 1 వ తరగతిలో విద్యార్థులను జాయిన్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్ కోకిల రాణి, ఉపాధ్యాయులు ఐ. విజయలక్ష్మి, జి. శివకుమారి పాల్గొన్నారు. **ప్రజాశక్తి గూడూరు :** రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న నూతన విద్యా విధానం, ఆదర్శ పాఠశాలలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని పెడన నియోజకవర్గ ప్రత్యేకాధికారి డిఎస్ఓ పార్వతి తెలిపారు. గురు వారం గూడూరు మండలం కంకటావ మెయిన్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించారు. పలువురు తల్లిదండ్రులు ఒకటవ తరగతిలో ముగ్గురు విద్యార్థులను,నాలుగవ తరగతిలో ఇద్దరు విద్యార్థులు ను పాఠశాలలో చేర్పించుటకు తమ అంగీకారాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖాధికారి అధికారి బీఎస్సీ శేఖర్ సింగ్, పి సుబ్రహ్మణ్యం,పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గళ్ళ దుర్గా రాణి పాల్గొన్నారు.



చెరువులకు జలకళ

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: రెడ్డిగూడెం మండల పరిధిలోని చెరువులకు జల కళ సంతరించుకుంది. సాగర్ జలాలను విడుదల చేయాలని మార్చి 18వ తేదీన రైతు సంఘం ఆధ్వర్యంలో రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులకు విజ్ఞప్తిలు, మెమోరాండాలు సమర్పించడం జరిగింది. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కష్ణ ప్రసాదు కృషితో మండల పరిధిలోనికి సాగర్ జలాలు రావడం, ఆ నీటితో చెరువులు నిండి జలకళ సంతరించుకున్నాయి. చెరువులు, కుంటలు సాగర్ జలాలతో నిండటం పశువులకు, పంటలకు ఎంతో మేలు జరుగుతుందని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ఈ వేసవిలో భూగర్భ జలాలు స్థిరంగా ఉంటాయని, దీంతో తాగునీటికి కూడా ఇబ్బందులు ఉండవని అంటున్నారు. చెరువులు, కుంటలు పూర్తిగా నిండే వరకు సాగర్ జలాలను ఇలాగే కొనసాగించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

యురేకా సైన్స్ ఎక్స్‌పోలో ఎన్‌టిఆర్ జిల్లా విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: జనవిజ్ఞాన వేదిక ఆంధ్రప్రదేశ్ కమిటీ నిర్వహించిన యురేకా సైన్స్ ఎక్స్‌పో (ఆన్లైన్ సైన్స్ వీడియోల పోటీలు) ఫలితాలు విడుదలయ్యాయి. ఈ పోటీల్లో మూఢ నమ్మకాలు - శాస్త్రీయ దృక్పథం విభాగంలో ప్రథమ స్థానాన్ని జగ్గయ్యపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు) విద్యార్థులు నాగి శ్యామ శ్రీ టీం గెలుపొందారు. సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగంలో ప్రథమ స్థానాన్ని విజయవాడలోని విపిఎస్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు కాకర్ల అశ్విన్ సాయి టీం, ద్వితీయ స్థానం కంభంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఎ కొండూరు మండలం విద్యార్థులు వి ప్రవళిక టీం గెలుపొందారు. పర్యావరణము సుస్థిరాభివృద్ధి విభాగంలో ప్రథమ స్థానాన్ని ఎన్ షకీనా విజయ టీం కంభంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ద్వితీయ స్థానాన్ని సిహెచ్ ఉదయ కీర్తి టీం కంభంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కైవసం చేసుకున్నట్లు జనవిజ్ఞాన వేదిక ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు వి మురళి మోహన్, ప్రధాన కార్యదర్శి ఎల్ గంగాధర్ తెలిపారు.

ఇంటర్వ్యూలకు 603 మంది హాజరు

ప్రజాశక్తి-కంచికచర్ల: కంచికచర్ల మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జరిగిన వివిధ కార్పొరేషన్ లోన్లకు ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. మొత్తం 846 అప్లికేషన్స్‌కు 603 మంది దరఖాస్తుదారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ లక్ష్మీ కుమారి, ఈఓఆర్డీ శ్రీనివాస్, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కర్లపాటి ట్రస్ట్ సేవలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: రక్తహీనతతో బాధపడుతున్న చిన్నారులకు కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పౌష్టికాహారం, నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని ట్రస్ట్



చైర్మన్ వెంకట శ్రీనివాసరావు చేతుల మీదుగా గురువారం అందజేశారు. కర్లపాటి లక్ష్మీ స్రవంతి, సమీర్‌కుమార్‌ల సహకారంతో అగ్రికల్చర్ బీఎస్సీ చదువుతున్న లక్ష్మీ త్రివేణికి రూ.5 వేలు, కే పవిత్రకు రూ.3 వేలు విద్య అవసరాల దృష్ట్యా అందజేయడం జరిగిందని కర్లపాటి తెలిపారు. పౌష్టికాహారాన్ని ఐదుగురు బాలలకు, ఐదుగురు వయో వృద్ధులకు అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయపూడి వెంకటేశ్వరావు, శ్రేయస్సు ప్రతినిధి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లపై స్పీకర్ వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి : సిఐటియు

ప్రజాశక్తి-నందిగామ: ఆశా వర్కర్ల పట్ల శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఆశా వర్కర్ల యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.కమల ఖండించారు. నందిగామ నియోజకవర్గ ఆశా వర్కర్ల విస్తృతస్థాయి సమావేశం నందిగామ యుటిఎఫ్ ఆఫీస్‌లో కమల అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా నర్సీపట్నం స్థానిక ఏరియా ఆసుపత్రిలో ఆసుపత్రి అభివద్ధి కమిటీ సమీక్షా సమావేశం సందర్భంగా ప్రసవం కోసం పిహెచ్‌సిలకు వస్తున్న కేసులను ఆశా వర్కర్లు కమీషన్ల కోసం నర్సీపట్నంలోని ప్రయివేటు ఆసుపత్రులకు తరలిస్తున్నారని మాట్లాడటం దుర్మార్గమన్నారు. ఆశా వర్కర్లు ఇంటింటికి తిరిగి కష్టపడి మోటివేషన్ చేయబట్టే ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెరిగిందన్నారు. సాధారణ ప్రసవాలే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో చేస్తారని, సిబ్బంది, సరియైన మౌలిక సదుపాయాలు లేక సాధారణ ప్రసవాలు కూడా చేయలేని పరిస్థితుల్లో , కొన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కూడా ఉన్నాయని చెప్పారు. అనివార్యంగా డాక్టర్లు రిఫర్ చేసిన ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి, ఇతర ఆసుపత్రులకు ఆశ వర్కర్లు తీసుకొస్తారని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పని చేసే వైద్యాధికారులే ప్రైవేట్ ఆస్పత్రులు, క్లినిక్‌లు పెట్టి



మాట్లాడుతున్న ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.కమల

వారి సొంత ఆసుపత్రులకే కేసులు తీసుకుని రావాలని ఆశ వర్కర్లపై ఒత్తిడి చేస్తుంటే, ఏమిచేయాలో చెప్పాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ ఆస్పత్రులు, క్లినిక్‌లు నడిపే వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ విధానాల వలన జరుగుతున్న లోపాలను సరిచేసుకోకుండా పేద ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న ఆశ వర్కర్లపై నెట్టడం ఎంతవరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు. ఆశాలకు మెటర్నిటీ లీవులు, గ్రాట్యుటీ జీవోలను వెంటనే విడుదల చేయాలని, 62 సంవత్సరాలకు వయోపరిమితి పెంపు, మ్యానిఫెస్టోలో పెట్టిన జీతాల పెంపు హామీని అమలు చేయాలని కోరారు. ఈ నేపథ్యంలో వచ్చే నెల 20వ తేదీన ఉద్యోగ, కార్మిక వర్గ సమస్యలపై జరిగే దేశ వ్యాప్త సమ్మెలో ఆశ వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కె.గోపాల్, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు తిరుమల దేవి, వనజ, మార్తమ్మ, వేల్పుల రాణి, కవిత, సుబ్బమ్మ ,సాయమ్మ, నాగమ్మ, పుల్లమ్మ, రోజ్ మేరీ పాల్గొన్నారు

భవిష్యత్తు కృత్రిమ మేధస్సుదే



ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: భవిష్యత్తు అంతా కృత్రిమ మేధస్సుపైనే ఆధారపడి ఉంటుందని అమెరికా చెందిన మైక్రోసాఫ్ట్ సంస్థ కృత్రిమ మేధస్సు పరిశోధకుడు ప్రియతమ్ బొల్లింపల్లి అన్నారు. పీ.బి. సిద్ధార్థా కళాశాలలోని కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో కత్రిమ మేధస్సుని ఉపయోగించటం ఎలా అనే అంశంపై ఎం.ఎస్సీ. కంప్యూటర్స్, ఎం.సి.ఎ., ఎంబి.ఎ. విద్యార్థులకు గురువారం సాంకేతిక సదస్సును నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రియతమ్ బొల్లింపల్లి మాట్లాడుతూ, కత్రిమ మేధస్సులో అందుబాటులో ఉన్న లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ పెద్ద మొత్తంలో భాషా డేటాను నేర్చుకుని, మానవుల్లాగే భాషను అర్థం చేసుకోవడం, రాయడం, సందేహాలకు సమాధానం చెప్పడం వంటి పనులు ఏ విధంగా చేయగలుగుతాయో వివరించారు. ముఖ్యంగా తమకు నిర్దేశించిన పనులను సమర్థవంతంగా నిర్వహిస్తాయో, పరిశ్రమలన్నింటిలోను ఉత్పాదకతను ఏ విధంగా పెంచుతాయో వంటి అంశాలను వివరించారు. సురక్షితత మరియు నైతికతతో కొత్త ప్రమాణాలను ఏవిధంగా రూపొందించవచ్చో తెలిపారు. సాఫ్ట్‌వేర్ కోడ్‌ను ఆటోమేటిక్‌గా సష్టించడం, వాఖ్యాల అర్థం తెలుసుకోవడం, అనువాదం, భావ వివేచన, కస్టమర్ సపోర్ట్ కోసం చాట్‌బాట్‌లు, బ్యాంకింగ్, ఈ-కామర్స్, ఆరోగ్య పరిరక్షణ వంటి రంగాల్లో లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ ఏ విధంగా ఉపయోగపడతాయో వెల్లడించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్, డైరెక్టర్ వేమూరి బాబురావు, డీన్ ప్రొఫెసర్ రాజేష్ సి జంపాల, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ టి.ఎస్.రవి కిరణ్, ఎం.బి.ఎ (బిజినెస్ అనలిటిక్స్) విభాగాధిపతి డాక్టర్ బి.జయ ప్రకాష్, ఆయా విభాగాల విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



మైక్ సెట్ వితరణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థి చిట్లూరి రాధా (హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్) పాఠశాలకు రూ.20 వేలు విలువ గల మైక్ సెట్ విరాళంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మికి అందిజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ శ్రీమతి. సిహెచ్ శ్రీలక్ష్మి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

అదుపు తప్పిన లారీ

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం

ఈదర నుంచి హైదరాబాద్‌కు వేప దుంగల లోడుతో వెళ్తున్న ఏపీ 35 యూ 6759 నంబర్ గల లారీ శాంతి నగర్ వద్ద బ్రిడ్జి పైకి ఎక్కే క్రమంలో ఛాసిస్ విరిగిపోయి పక్కకు ఒరిగింది. కొండపల్లి శాంతి నగర్ వద్ద బ్రిడ్జి పైకి వెళుతున్న ఈ లారీ గురువారం అకస్మాత్తుగా ఒరిగిపోయింది. ఒరిగిన వెంటనే గమనించిన డ్రైవర్ లారీని నిలిపివేయడంతో పెను ప్రమాదం తప్పింది. అంతకు ముందే లారీ ఛాసిస్ క్రాక్ ఇచ్చినా, లారీ యజమాని నిర్లక్ష్యంగా వేప దుంగల లోడుతో రవాణా చేయించినట్లు తెలుస్తోంది. ప్రమాదం జరిగి ప్రాణాలు కోల్పోతే ఎవరు బాధ్యులు అని వాహన చోదకులు అంటున్నారు.

నేడు ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-నందిగామ

చంద్రన్న స్వయం ఉపాధి పథకం కింద బిసి, ఇబిసి, కమ్మ, రెడ్డి, ఆర్య వైశ్య, క్షత్రియ, బ్రాహ్మణ, కాపు కార్పొరేషన్లకు స్వయం ఉపాధి సోపానం 2024-25నకు దరఖాస్తు చేసుకున్న వారికి నందిగామ పట్టణ పరిధిలో గల బాబు జగ్జీవన్ రామ్ సమావేశ మందిరంలో ఉదయం 9 గంటలకు ఇంటర్వ్యూ జరుగుతున్నట్లు కమిషనర్ రమణబాబు గురువారం తెలిపారు. అర్జీదారులు ఇంటర్వ్యూలకు తమ ఒరిజినల్ పత్రాలతో సహా హాజరు కావాలని కోరారు.

ఆర్‌టిసి ఉద్యోగుల ధర్నా

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం డిపో నందు భోజన విరామ సమయంలో నేషనల్ మజ్దూర్ యూనియన్ అసోసియేషన్ (ఎన్ఎమ్‌యుఏ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గేటు ధర్నా మరియు గేటు మీటింగు జరిగింది. ఈ ధర్నా కార్యక్రమం కు డిపో చైర్మన్ కే నరసింహారావు మరియు ముఖ్యఅతిథిగా సిసిఎస్ ఎంసీ నెంబరు అనంత రాములు మరియు రీజనల్ నాయకులు వి ఎస్ రెడ్డి, రత్నకుమారి మరియు డిపో అధ్యక్ష కార్యదర్శులు గ్యారేజ్ అధ్యక్ష కార్యదర్శులు డిపో కమిటీ మరియు అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిపో చైర్మన్ నరసింహారావు మాట్లాడుతూ డిపోలో మౌలిక సదుపాయాలు కల్పించడంలో యాజమాన్యం పూర్తిగా విఫలమైందన్నారు. వెహికల్ కండిషన్ కుంటుపడిందని దీనిని సరి చేయాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందన్నారు. అనంత రాములు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ ద్వారా 19 సర్క్యులర్‌ని అమలు చేయవలసిందిగా ఆదేశాలు ఇస్తూ జీవో ఇచ్చినప్పటికీ కింద స్థాయి అధికారులు దానిని అమలు చేయక కార్మికులను తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్నారని అన్నారు. ఈహెచ్ఎస్ స్థానంలో గతంలో ఏపీఎస్ఆర్టీసీ లో ఉన్న పాత వైద్య విధానాన్ని అమలు చేయాలని తెలిపారు. వినతిపత్రం లో ఇచ్చిన అన్ని అంశాలను అమలు పరచాలి అన్నారు. డిపో అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ



రాష్ట్ర కమిటీ ఇచ్చిన వినతి పత్రం లోని అన్ని సమస్యలను పరిష్కరించాలని, లేనిచో రాష్ట్ర కమిటీ తదుపరి ఎటువంటి కార్యచరణ ఇచ్చినా దానికి అందరూ ఉద్యోగస్తులు సిద్ధంగా ఉండాలన్నారు. ధర్నా గేట్ మీటింగ్ రేపు కూడా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.